ANDHRA BHOOMI

SECUNDERABAD
ANDHRA PRADESH
Phone: Editorial — 74003.
Office — 72244

THE POPULAR TELUGU DAILY PUBLISHED FROM THE CAPITAL

ఉదయం * *

Regd. A-309.

మేనుటెక్స్ లేబొరేటరీస్
(రాయగడ)
వారి నాణ్యమైన ప్రాడక్టులనే ఎలప్పుడు ఉపయోగించండి
1. మేనుటెక్స్ గ్రైప్ మిక్స్చర్
2. మేనుటెక్స్ కంటి లోషన్
3. మైకోటెక్స్ ఆయింట్ మెంట్ (చర్మవ్యాధులన్నిటికి)
హైదరాబాదులో జరుగుతున్న అఖిలభారత రసాయనిక పరిశ్రమల ప్రదర్శనంలో మా 712వ నెంబరు స్టాలును సందర్శించండి

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరా శాస్త్రి

ప్రతిఒక్కరు కోరునది...
గవర్నర్ బీడీ బీడీలు
ముఖ్యమైన రైల్వే స్టేషన్ కొట్లలోను దొరుకును
GOVERNOR BEEDI FACTORY, MADRAS-12
DISTRIBUTORS:- S.K.బాక్సా. బి.సుభాషోడు సికందరాబాద్ [A.P.]

సంపుటి: 3 సంచిక 115 * సికిందరాబాద్ 28-1-1963 సోమవారం * 4 పేజీలు 7 నయాపైసలు

తటస్థ విధానాన్ని విడనాడటం నైతికంగా మన వైఫల్యమే

దృఢసంకల్పంతో ఉన్నంతకాలం ఇండియాను ఎవరూ ఓడించజాలరని ప్రధాని ఉద్ఘాటన

పార్లమెంటరీ కాంగ్రెస్‌పార్టీ సమావేశంలో శ్రీ నెహ్రూ ప్రసంగం

న్యూఢిల్లీ జనవరి 27 (పి.టి.ఐ.)

భారతదేశం అత్యంత ప్రాణప్రదంగా భావిస్తున్న తాటస్థ్యం. ఇతర ప్రాతిపదిక విధానాలను విడనాడటం నైతిక వైఫల్యమే కాగలదని ప్రధాని నెహ్రూ పార్లమెంటులోని తన పార్టీ సభ్యులకు నేడు చెప్పినట్లు తెలియ వచ్చింది.

కొద్ది రోజులలో తమ విదేశాంగ వర్గాలకు వెళ్ళనున్న తన పార్టీ సభ్యులను ఉద్దేశించి ప్రధాని నలభై నిముషాల పేపు ప్రసంగించారు.

ఇండియా చైనాను ఎదుర్కొంటున్న దేమోనన్న భయంకొద్దీ తమఆలోచనలోపంపున్నవారే ఇండియా తన ప్రాతిపదిక విధానాలను విడనాడి కూటమిలో దేశం చేరాలని కోరుతున్నారని నెహ్రూ అన్నారు.

చైనా దాడి బలితంగా ఏర్పడ్డ సమైక్యంవల్ల ప్రజలలో శత్రువును ప్రతిఘటించాలన్న ధర్మావేశం వజ్ర సంకల్పం ఇండియా ధైర్యసాహసాలేత మైన జాతిగా ఋజువు పరచిందని ఆయన అన్నారు

ఈ ధర్మావేశం, ఈ సంకల్పం వున్నంతకాలం పాయుధులు గానీ, అనాయుధులు గానీ ఎవ్వరూ ఇండియాను ఓడించజాలరని నెహ్రూ పేర్కొన్నారు

కొలంబో ప్రతిపాదనలగురించికొత్త విషయంలేదని నెహ్రూ పార్టీ సభ్యులకు తెలియ జేయలేదు.

సింహళ ప్రధాన మంత్రికి తాలాగా చైనా పంపిన లేఖలో వారు చెప్పుతున్న అన్వయాలను తాము ఇంకా పరిశీలించలేక పోయానని ప్రధానినెహ్రూ ఒక ప్రశ్నకు సమాధాన మిచ్చినట్లు తెలుస్తున్నది సత్వర సమస్యలకు పరిష్కరించరని (భవిష్యత్తుకు సంబంధించిన) విషయాలపై కొంతమంది సంశయాల్ని అభిప్రాయ బేధాలను అభివ్యక్త పరుస్తున్నదనీ నెహ్రూ పార్టీ సభ్యులకు చెప్పినట్లు తెలియ వచ్చింది.

కొలంబో ప్రతిపాదనలకు అతీతమైన విషయాలకు ఇవి సంబంధించినవని ఆయన అన్నారు.

ప్రతిపాదనల వైఖరిపట్ల విస్మయం

ఇండియా నేడు విషమ పరిస్థితిలో వుందనీ, అమెరికా, పశ్చిమ దేశాలలోని కన్సర్వేటివ్ వర్గాలు చైనా ప్రకటించిన తటస్థ విధానానికి స్వస్తిచెప్పాలని కొన్ని ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న సూచనలు వారివైఖరి సంభ్రమం కలిగిస్తున్నదని నెహ్రూ అన్నారు.

మిత్రదేశాల నుండి ఆయుధాలను స్వీకరించటానికి ఇండియా ప్రాతికూల్యంగా లేదని నెహ్రూ పునరుద్ఘాటించారు. అమెరికా, బ్రిటన్, కెనడా ఆస్ట్రేలియా దేశాలతో కూడుకొన్న వైమానిక దళాధికారుల సమితి ప్రతినిధి వర్గం త్వరలో ఇండియా రానున్నదని, ఈ సమస్యలను ప్రభుత్వం వారితో చర్చిస్తుందని ఆయన అన్నారు

స్వశక్తి, ఆత్మ విశ్వాసం ఇండియాకు వెన్నెముక

ఆత్మవిశ్వాసం, స్వశక్తి ఇండియాకు వెన్నెముక వంటివని, వాటిని నిర్మూలిస్తే దేశాన్ని ఎవ్వరూ ఏరివరించజాలరని నెహ్రూ అన్నారు.

సంక్లిష్ట పరిస్థితిని పురస్కరించుకొని తటస్థ విధానానికి స్వస్తిచెప్పాలని దేశం ఒకమారు నిర్ణయిస్తే, స్వశక్తి ప్రాశస్త్యాన్ని పేర్కొంటూ (మహాత్మా గాంధీ చేసిన బోధనలను విడనాడిన వాళ్లం అవుతాం అని అన్నారు

చైనా దాడి దేశాన్ని కదిలించిందని, అత్యంత అభిలషణీయమైన సామైక్యాన్ని చేకూర్చిందని ఆయన అన్నారు

దేశం సైనిక కూటమికి బానిసోహం కాదన్న సంకల్పాన్ని ఇది ద్యోతకం చేసింది కిన్ని విధంగానైన సరే పరిరక్షించాలని నెహ్రూ అన్నారు.

హిమాలయాలు దుర్భేద్యమైన ప్రాకారాలుగా చిరకాలంనుండి భావిస్తున్నామనీ, చైనా దాడివల్ల ఆ విశ్వాసం "కల్లలు" అయిందని ప్రధాని అన్నారు.

చైనా దాడి దేశానికి ఒకగుణపాఠం నేర్పిందనీ, అది స్వశక్తిపై విశ్వసించటమేనని ఆయన అన్నారు

విశ్వాసాలను విధానాలను విడనాడరాదు

పరిపక్వమైన పార్టీ తన ప్రాతిపదిక విశ్వాసాలను, విధానాలను విడనాడ రాదని నెహ్రూ ఉద్బోధించారు. ప్రాతిపదిక ప్రశ్నలకు సంబంధించి పార్టీ విస్పష్ట అభిప్రాయాలు కలిగి వుండాలన్నారు

ప్రజలు ఎక్కువ భాషలు నేర్చుకోవాలి

భాషా వివాదం గురించి ప్రస్తావిస్తూ, ప్రజలు ఎక్కువ భాషలను నేర్చుకోవలసిన అవశ్యకతను ప్రధాని నొక్కిచెప్పినట్లు తెలుస్తున్నది.

ఆదాయ వ్యయాలు సరితూగేట్టుగా 63-64 బడ్జెట్

రాష్ట్ర మంత్రివర్గ నిర్ణయం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 27

రాష్ట్ర మంత్రి మండలి నేడిక్కడ ప్రిన్స్ లాండ్స్‌లో సమావేశమై 1963-64 సంవత్సర రాష్ట్ర బడ్జెట్‌ను నిర్ణయించింది.

ప్రస్తుత కార్యక్రమం ప్రకారం, నిద్రవరకు 20వారు ఉదయం 11గంటలకు ఈ బడ్జెట్‌ను శాసనసభలో, శాసన మండలిలో ఒకేసారి సమర్పిస్తారు.

మంత్రివర్గం ఆర్థికమంత్రి ప్రతిపాదన అరు నాలుగు గంటల సేపు పరిశీలించి, ముఖ్యాంశాలను నిర్ణయించింది.

రానున్న సంవత్సరం బడ్జెట్ తరుగు లేకుండా, ఆదాయ వ్యయాలు సరితూగే విధంగా వుండాలని భారత ప్రభుత్వం జారీచేసిన ఆదేశాన్ని మంత్రి వర్గం దృష్టిలో పెట్టుకొనే ఈ బడ్జెట్‌ను పరిశీలించినట్లు తెలుస్తున్నది.

నిర్దిష్టమైన సన్నుల ప్రతిపాదనలేవీ మంత్రిమండలి పరిశీలించనప్పటికీ, ఈ విషయమై నిర్ణయించుకోనటానికి ఆర్థిక మంత్రికే వదిలివేసినట్లు తెలుస్తున్నది

కేంద్రం ఆదేశం దృష్ట్యా, ప్రభుత్వం అదనంగా కొన్ని పన్నులను అనివార్యంగా విధించవలసి వుంది.

సిహనౌక్‌కు ప్రధాని నెహ్రూ విందు

న్యూఢిల్లీ, జనవరి 27 (పి.టి.ఐ.)

కాంబోడియా రాజ్యాధినేత నరోత్తమ్ సిహనౌక్‌కు ప్రధాని నెహ్రూ నేడు మధ్యాహ్నం విందు చేశారు

సిహనౌక్ నేడు ఢిల్లీలో రాజఘాట్‌లోని బాపూజీ సమాధికి పుష్పాంజలి సమర్పించారు.

కొలంబో ప్రతిపాదనలపై ప్రధాని నెహ్రూతో చర్చలకు రేపే సుబాంద్రియో ఆగమనం

న్యూఢిల్లీ, జనవరి 27 (పి.టి.ఐ)

వారం రోజులపాటు భారతదేశంలో పర్యటించేనిమిత్తం ఈ నెల 29 వ తేదీన ఇక్కడికి రానున్న ఇండోనేషియా విదేశాంగ శాఖ మంత్రి డాక్టర్ సుబాంద్రియో కొలంబో ప్రతిపాదనల పట్ల ఇండియా చైనా వైఖరులను గురించి ప్రధాని నెహ్రూతో చర్చించనున్నట్టు తెలుస్తున్నది.

మొదట నిర్ణయించుకొన్న కార్యక్రమం ప్రకారం సుబాంద్రియో రేపే ఇక్కడికి రావలసి ఉన్నది కాని ఆయన తన ప్రయాణాన్ని ఒకరోజు వాయిదా వేసుకొన్నారు

కొలంబోలో జరిగిన ఆరు ఆఫ్రో ఆసియా రాజ్యాల సమావేశంలో ఇండోనేషియా విదేశాంగ మంత్రిగా డాక్టర్ సుబాంద్రియో పాల్గొన్నారు.

ఆమేడట ప్రతిపాదనలను చైనాప్రభుత్వానికి వివరించే నిమిత్తం సింహళ ప్రధాని సిరిమావోతో పాటు ఆయన కూడా పెకింగ్‌కు వెళ్ళారు

డాక్టర్ సుబాంద్రియో పైంట ఇండోనేషియా విదేశాంగశాఖ ఉపమంత్రులిరువురితోసహా 18 మంది అధికారులుకూడా వస్తున్నారు. ఇండోనేషియా ప్రభుత్వ పరిశ్రమలశాఖ ప్రధానాధికారి, ముగ్గురు జర్నలిస్టులు ఈ ప్రతినిధి వర్గంలో సభ్యులు.

ఇండియా, చైనా సరిహద్దు వివాదంపై కొలంబో సమావేశం రూపొందించిన ప్రతిపాదనలను గురించే కాక, ఇండోనేషియా, భారతదేశాల మధ్య వాణిజ్య సంబంధాలను అభివృద్ధిచేసే విషయమేకూడా సుబాంద్రియో ప్రతినిధివర్గం భారత ప్రభుత్వంతో చర్చలు జరుపుతారని తెలుస్తున్నది

ఇండియా, ఇండోనేషియా ప్రస్తుత సంబంధాలను సమీక్షించి వాటి దృఢతరంచేసే విషయమైకూడా డాక్టర్ సుబాంద్రియో చర్చలు జరుపుతారని తెలుస్తున్నది

చైనాలో యుద్ధ సన్నాహాలు కన్పించ లేదట

నేపాల్ విదేశాంగ మంత్రి తులసిగిరి ప్రకటన

భాట్మాండు జనవరి 27 పి.టి.ఐ.

నేపాల్ రాజు ప్రజల పట్ల కమ్యూనిస్టు చైనా ప్రజలకు అత్యంత ఆదరాభిమానాలుఉన్నట్టు నేపాల్ విదేశాంగ మంత్రితులసిగిరి నేడిక్కడప్రకటించారు

చైనా-నేపాల్ సరిహద్దుఒప్పందంపై సంతకాలు ముగించి తులసీగిరి పెకింగ్‌నుంచి నేడిక్కడ తిరిగి వచ్చారు

నేపాల్-చైనా సరిహద్దుకు సంబంధించిన సమస్యలన్నీ సంతృప్తికరంగా పరిష్కారమైనట్టు కూడా ఆయన పేర్కొన్నారు

నేపాల్ అభివృద్ధిలోపట్ల చైనీస్ నాయకులకు అత్యంత శ్రద్ధాశక్తులున్నట్టు ఆయన పేర్కొన్నారు

"చైనాలోఉండగా "అక్కడ యుద్ధ సన్నాహాలేమీ వాకు కనిపించలేదని" ఆయన అన్నారు.

రష్యా ఇండియాల మధ్య ఇతోధిక సహకారం

రిపబ్లిక్ దినోత్సవ సందర్భంగా నెహ్రూకు క్రుశ్చేవ్ సందేశం

లండన్ జనవరి 27

ఇండియా రష్యాదేశాలమధ్య సాన్నిహిత్యం సహకారం ఉభయదేశాల ప్రజల శ్రేయోజనాలకు ఉపయుక్తమైనవని రష్యా ప్రధాని నికితాక్రుశ్చేవ్ భారత రిపబ్లిక్ దినోత్సవ సందర్భంగా ప్రధాని నెహ్రూకు పంపిన సందేశంలో పేర్కొన్నట్టు "టాస్" తెలియజేసింది.

డిగాల్ అవరోధాల నెదుర్కోవడానికి బ్రిటన్ యత్నాలు

ఉమ్మడి మార్కెట్ వర్గాల తర్జన భర్జనలు

బ్రసెల్స్, జనవరి 27 [ఎ.పి.]

అమెరికా బ్రిటన్ ఐరోపా యూరప్ పై సోకకుండా చేయాలని ఫ్రాన్స్ చేస్తున్న యత్నాలను నివారించడానికిగల మార్గాలను గురించి బ్రిటన్ ఉమ్మడి మార్కెట్‌లోని ఐదు రాజ్యాల వారు తర్జనభర్జనలు జరుపుతున్నారు.

ఉమ్మడి మార్కెట్‌లో సభ్యత్వానికై బ్రిటన్ పెట్టుకొన్న దరఖాస్తును ఎలాగైనా పరిశీలనలో ఉండేట్టుగా ఫ్రాన్స్ మినహా యూరప్ రాజ్యాల వారు బ్రిటన్ ప్రతినిధులుచేస్తు యత్నాలకు అమెరికా మౌనంగా సమ్మతిని వ్యక్తం చేసింది,

తన భావాలకు అనుగుణంగా యూరప్ భవితవ్యాన్ని తీర్చిదిద్దాలని డిగాల్ చేస్తున్న యత్నాలను ఈ రాజ్యాలవారు ఎదుర్కొంటున్నారు.

గత రెండు వారాలలో డిగాల్ జరిపిన రాయబారాల ఫలితంగా ద్వితీయ పరిశీలన సంగ్రామానంతరం మొన్నెన్నడూ లేనంతగా పశ్చిమ రాజ్యాల ఐక్యకూటమి తివ్ర అంతర్విభేదాలను నేడు ఎదుర్కొంటున్నది.

ఉమ్మడి మార్కెట్‌లోకి బ్రిటన్‌ను ప్రవేశించనియరాదని డిగాల్ దృఢంగా సంకల్పించారు. పోలారస్ క్షిపణుల సరఫరాకై అమెరికా చేసిన ప్రతిపాదన నమ ఆయన నిరాకరించారు. ఆంక్షే కాక, పశ్చిమ జర్మనీలో డిగాల్ కుదుర్చుకొన్న ఒప్పందంఫలితంగా యూరప్ లోనే మరో నూతన రాజకీయ శక్తి ఆవిర్భవించినట్టవుతుందని భావిస్తున్నారు.

మద్యనిషేధం సమస్యపై రాష్ట్ర మంత్రివర్గం చర్చలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు జనవరి 27

జాతీయ అభివృద్ధి కౌన్సిల్ సమావేశంలో గతవారం మద్యనిషేధం సమస్య విషయంపై జరిగిన చర్చలను గురించి మంత్రివర్గ సభ్యులకు ముఖ్యమంత్రి శ్రీ యస్ నంజీవరెడ్డి నేడు వివరించినట్టు తెలుస్తున్నది

నేడు జరిగిన మంత్రిమండలి సమావేశంలో మద్యనిషేధం సమస్యగురించి సంక్షిప్తంగా చర్చించినట్లుకూడా తెలుస్తున్నది ప్రణాళికాసంఘం, జాతీయ అభివృద్ధిమండలి సలహాలను పురస్కరించుకొని, మద్యనిషేధం అమలులో ఉన్న 11 ఆంధ్ర జిల్లాలలోను దానిని యింకా సమర్థవంతంగా అమలు పరిచే విషయాన్నిగురించే ముఖ్యంగా నేటి సమావేశంలో చర్చించినట్లు తెలుస్తున్నది.

మద్యనిషేధం అమలు పనిని పోలీసు శాఖకు తిరిగి అప్పజెప్పాలా, లేక ప్రత్యేక మద్యనిషేధశాఖ సిబ్బంది క్రిందనే ఉంచాలా అన్న సమస్యపై నే చర్చలు జరిపారు అయితే ఈవిషయమై వారెట్టి నిర్ణయాన్ని యింకవరకు గైకొనలేదు.

ఆంధ్ర జిల్లాలలో మద్యనిషేధం అమలు పనిని 1956, 1960 మధ్య పోలీసు శాఖే నిర్వహించింది. 1960 సంవత్సరం మధ్యలో ఈపనికై ప్రత్యేకంగా నియమించిన సిబ్బందికి అప్పజెప్పడానికి శ్రీ నంజీవయ్య మంత్రివర్గం నిశ్చయించింది.

ప్రస్తుతం ఈ ప్రత్యేక శాఖే మద్యనిషేధంవిధి నిర్వహణను చూస్తున్నది.

"విద్యుత్పరికరాల ఫ్యాక్టరీకి స్వస్తి చెప్పారనడం పొరపాటు"

కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం ప్రకటన

సాంకేతిక దృష్ట్యా ఏర్పడిన ఇబ్బందులను త్వరలోనే అధిగమించడం జరిగిగలదని ఆశాభావం

న్యూఢిల్లీ జనవరి 27 (పి.టి.ఐ.)

హైదరాబాదు సమీపంలోని రామచంద్రాపురం వద్ద భారీ విద్యుత్పరికరాలఫ్యాక్టరీని నిర్మాణానికి స్వస్తిచెప్పారనడం పొరపాటేకాగలదని కేంద్ర భారీ పరిశ్రమలు ఉక్కు శాఖల మంత్రి సి. సుబ్రహ్మణ్యం నిన్న ఇక్కడ అన్నారు.

చెకోస్లవేకియా సహకారంతో రామచంద్రాపురం వద్ద భారీ విద్యుత్పరికరాల ఫ్యాక్టరీ నిర్మాణానికి అత్యవసర పరిస్థితి దృష్ట్యా స్వస్తిచెప్పారని కొన్ని పత్రికలలో వచ్చినవార్తలపై వ్యాఖ్యానించమనికోరగా ఆయనఇలాఅన్నారు.

"రామచంద్రాపురం వద్ద ఈ ఫ్యాక్టరీ నిర్మాణానికి స్వస్తి చెప్పారనడం అది కూడా అత్యవసరపరిస్థితిదృష్ట్యాసేజరిగిన దడం పొరపాటు."

దేశంలో వెలకొల్పదలచిన విద్యుత్పాదక కర్మాగారాలన్నిటినీ వెలకొల్పడం జరుగుతుందనీ, బాటి ఉత్పాదక శక్తి కూడా అధికం చేయవచ్చునీ ఆయనస్పష్టీకరించారు ఈ సందర్భంలో తగినన్ని జనరేటర్లను దేశంలోనే ఉత్పత్తి చేయాలనే కార్యక్రమానికి అదిక ప్రాముఖ్యమివ్వడంజరుగుతుందని ఆయన అన్నారు.

రామచంద్రాపురంవద్ద భారీ విద్యుత్పరికరాల ఫ్యాక్టరీ వెలకొల్పే విషయంపై పరిశీలన జరుగుతున్నదని ఆయన అన్నారు

"ఈ ఫ్యాక్టరీ ఏర్పాటు విషయంలో కొన్ని సాంకేతిక ఇబ్బందులు ఉత్పన్నమయాయి ఈ సాంకేతిక ఇబ్బందులను అధిగమించి ఎట్టి జాప్యం కాకుండానే దీని నిర్మాణ కార్యక్రమాన్ని కొనసాగించగలమని ఆశిస్తాం" అని ఆయన అన్నారు.

రాజాజీ కాంక్షలు!

మద్రాసు జనవరి 27 (పి.టి.ఐ)

శ్రీ సి. రాజగోపాలాచారికి జీవితంలో రెండు కాంక్షలు వున్నాయి. ఒకటి అగ్ర రాజ్యాలు అణ్వస్త్ర పరీక్షలకు స్వస్తి చెప్పటం, రెండవది, చైనా వ్యతిరేకంగా ఇండియా అమెరికా, బ్రిటన్‌లతోరక్షణఒప్పందాన్ని కుదుర్చుకోవటం

ఇక్కడొకబహిరంగసభలో ప్రసంగిస్తూ శ్రీ రాజగోపాలాచారి తమ కోరికలను వెల్లడించారు తన జీవితకాలంలో ఈ కాంక్షలు తీరగలవన్న విశ్వాసాన్ని ఆయన వ్యక్తపరచారు.

రైలు పెట్టెలపై విద్యార్థుల దాడి

ప్రయాణీకుల అసభ్య లూటీ: 55 మంది అరెస్టు

లక్నో, జనవరి 27

గతరాత్రి ఉన్నావో స్టేషనులో ఒక రైలు పెట్టెలో విద్యార్థులు ప్రవేశించి ప్రయాణీకులను దోపిడీ చేసినట్లు పోలీసులు తెలిపారు.

ప్రయాణీకులను వారు బాది, వారి వద్దవున్న వస్తువులను దోచుకున్నారని తెలుస్తున్నది ఈసందర్భంలో 55 మంది విద్యార్థులను అరెస్టుచేశారు.

ప్రయాణాలు తగ్గించుకోండి రక్షణ కృషికి తోడ్పడండి

ఖాట్మండూకు నేపాల్ రాజు పయనం

లక్నో, జనవరి 27 (పి.టి.ఐ)

ప్రత్యేక పర్యటనపై లక్నోలో రెండు రోజుల పాటు గడిపిన నేపాల్ రాజు మహేంద్ర ఆయన సతీమణి నేటి మధ్యాహ్నం తిరిగి ఖాట్మండూకు బయలుదేరి వెళ్ళారు.

"తుది శత్రువు నిర్మూలించేవరకు పోరాటం కొనసాగిస్తాము"

నూతన సంకల్పంతో యావత్ భారతజాతి శపథం

దేశ వ్యాప్తంగా రిపబ్లిక్ దినోత్సవాలు

న్యూఢిల్లీ జనవరి 27 (యు.ఎన్.ఐ.) (పి.టి.ఐ.)

మన మాతృభూమి పై తిరిగి ఎవరైనా దురాక్రమణ జరిపిన పక్షంలో దేశ స్వాతంత్ర్యాన్ని రక్షించుకోవడానికి, భారతీయుల జీవన పరిస్థితులను మెరుగుపరచడానికి నూతన శపథం గైకొనడంతో యావద్భారత దేశం నిన్న 14వ రిపబ్లిక్ దినోత్సవాన్ని జరుపుకొనింది,

ఢిల్లీలో జరిగిన సైనిక విన్యాస ప్రదర్శనంలో రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ సైనిక వందనం స్వీకరించారు,

పార్లమెంటు సభ్యులు స్త్రీపురుషులు పిల్లలు లక్షకు పైగా పాల్గొన్న బ్రహ్మాండమైన విన్యాస ప్రదర్శనానికి ప్రధానినెహ్రూ నాయకత్వం వహించారు. శ్రీ నెహ్రూ పార్లమెంటు సభ్యులు వందనం స్వీకరించే వేదికవద్దకు చేరుకోగానే రోడ్డుకిరు వైపులా బారులు తీర్చి నిలుచుకొని, విన్యాసం తిలకిస్తున్న అశేష ప్రజానీకం దిక్కులు పిక్కటిల్లే విధంగా హర్షధ్వానాలు చేశారు.

ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ లోక్‌సభ స్పీకర్ సర్దార్ హుకుమ్‌సింగ్ వగైరాలకి తెరొక వైపు ఉన్నారు.

రెండవ వరుసలో త్రివర్ణ పతాకము చేతపట్టుకొని, శ్రీ జగజీవన్ రామ్, రక్షణ మంత్రి శ్రీ వై బి చవాన్ ఉన్నారు.

ఇండియా రిపబ్లిక్‌గా అవతరించిన అనంతరం. ప్రధాని నెహ్రూ, పార్లమెంటు సభ్యులు విన్యాస ప్రదర్శనం జరపడం యిదే తొలిసారి.

అన్ని వర్గాలకు చెందిన రెండువేల మంది మహిళలు వివిధ కార్మిక సంఘాలకు చెందిన 15 వేల మంది కార్మికులు, విన్యాసంలో పాల్గొనడం కూడా యిదే ప్రథమం. ఈ విన్యాస ప్రదర్శనం పూర్తిగా మూడు గంటలపాటు కొనసాగింది.

గ్రామాలకు నెహ్రూ విజ్ఞప్తి

పోరాటం ఎంతకాలం కొనసాగినా సరే, మన మాతృభూమి నుండి చైనా దురాక్రమణ దారులను గెంటివేసేవరకు విశ్రమించ బోమని గత నవంబర్ 14వ తేదీన పార్లమెంటు దీటుగైకొన్న పద్ధతిలో శపథం చేయవలసిందిగా అయిదువ్వర లక్షలగ్రామాలకు ప్రధానినెహ్రూ విజ్ఞప్తి చేయడం యీ సారి రిపబ్లిక్ దినోత్సవాల విశిష్టత.

ఢిల్లీలో విన్యాస ప్రదర్శనం సౌరంభమైన సమయానికి సరిగా ఉదయం 9-30 గంటలకు అన్ని గ్రామాలలో పైవిధంగా శపథం గైకొనడం జరిగింది

కాంబోడియా రాజ్యాధినేత ప్రిన్స్ నరోదం సిహనౌక్ ప్రత్యేక అతిథిగా నిన్నటి ఉత్సవాలకు హాజరైనారు. భారతదేశంలో రెండు వారాలపాటు అధికార పర్యటనపై ఆయన శుక్రవారం ఢిల్లీకి వచ్చారు.

అమెరికన్ వైమానిక దళానికి

(మిగతా 2వ పేజీలో)

సైతాన్ సింగ్‌కు పరమ్ వీర్ చక్ర అవార్డు

రాష్ట్రపతి ఆమోదం

న్యూఢిల్లీ, జనవరి 25

లడఖ్‌లో అత్యంత ధైర్యసాహసాలు ప్రదర్శించిన కుమాన్ రిజిమెంటుకు చెందిన మేజర్ సైతాన్ సింగ్‌కు ప్రస్తుతం వీరి జాడలు తెలియరావటంలేదు) పరమ వీర్ చక్ర అవార్డు ఇవ్వటానికి రాష్ట్రపతి రాధాకృష్ణన్ ఆమోదించారు.

మరి రెండు నెలలలో కాంగోలోని సమితి సేన మూడవ వంతు తగ్గింపు

ఐక్యరాజ్యసమితి, జనవరి 26 (రాయిటర్)

భారత దళాల ఉపసంహరణతో ప్రారంభించి వేసవి ఆరంభమయే వరికి ఐక్యరాజ్యసమితి కాంగోలోని తన సైన్యం సంఖ్య మూడవ వంతు తగ్గించుకోడానికి సంకల్పించినట్టు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసినది.

"స్వాతంత్ర్య పరిరక్షణకు దీక్షా కంకణధారణ"

గవర్నర్ శ్రీనగేశ్ ప్రసంగం

హైదరాబాదు జనవరి 27

మహాత్మాగాంధి నాయకత్వంలో స్వాతంత్ర్యాన్ని ఆర్జించిన భారతదేశం సోషలిస్టు సమాజ వ్యవస్థాపనకు కృషి సలుపుతున్నదని గవర్నర్ శ్రీ యస్ యం. శ్రీనగేశ్ గతరాత్రి రేడియో ప్రసంగంలో పేర్కొన్నారు.

గవర్నర్ ప్రసంగం పూర్తిపాఠం ఈ దిగువ ఇస్తున్నాము.

"నేటితో మన దేశం రిపబ్లిక్‌గా రూపొంది 13 ఏండ్లు నిండుతుంది 38 ఏండ్ల క్రిందట ఈ రోజున మన జాతీయ నాయకులు విదేశీ పరిపాలన నుంచి దేశాన్ని విముక్తంచేయడానికి అవిశ్రాంతంగా పోరాడి దేశాన్ని విముక్తంచేయడానికి అవిశ్రాంత కృషిచేశారు అతర్వాత 30 ఏండ్లకు ఇదే రోజున నేటి రాజకీయ ఆర్థిక సాంఘిక స్వాతంత్ర్యానికిప్రాధాన్యతకల్గిన వున్నత రాజ్యాంగానికి మనం కట్టుబడినాం మహాత్మాగాంధీ నాయకత్వాన సుదీర్ఘకాలం శాంతియుతంగా సమరం సాగించి

(మిగతా 2వ పేజీలో)

చర్చలు సాగినంతకాలం అణ్వస్త్ర పరీక్షలవాయిదా

అమెరికా అధ్యక్షుడు కెన్నెడీ ప్రకటన

వాషింగ్టన్ జనవరి 27 [ఎ.పి.]

నేవడా వద్ద భూగర్భంలో ప్రస్తుతం జరపుతున్న అణ్వస్త్ర పరీక్షలను అమెరికా అధ్యక్షుడు కెన్నెడీ నిన్న వాయిదా వేశారు.

అణ్వస్త్ర పరీక్షల నిషేధ ఒప్పందంపై రష్యాతో సంప్రదింపులు జరుపుతున్న దృష్ట్యా ఈ విధంగా వాయిదా వేయడం జరిగింది.

వైట్ హౌస్ ప్రకటించిన సంగ్రహ ప్రకటనలో కెన్నెడీ ఇలా పేర్కొన్నారు.

"అణ్వస్త్ర పరీక్షలు జరిపే కార్యక్రమాన్ని తిరిగి ఎప్పుడైనా ప్రారంభించడానికి సిద్ధంగానే ఉన్నాయి

గత 18 నెలలుగా భూగర్భంలో అమెరికా అణ్వస్త్ర పరీక్షలను జరుపుతూనే ఉన్నది. ఈ విరమణ ఎప్పుడు జరిగినదీ గానీ ఇంకెన్ని పరీక్షలు జరపవలసి ఉన్నదనేవిషయాన్ని గానీ వైట్ హౌస్ తన ప్రకటనలో పేర్కొనలేదు

రష్యా, ఇండియాల మైత్రి

చిరకాలం వర్ధిల్లగలదని భారతరాయబారి ఆశాభావం

మాస్కో, జనవరి 27(ఎ ఫ్ పి)

రష్యాలో ఇండియా రాయబారి శ్రీ టి యస్. కౌల్ నిన్న రాత్రి ఇక్కడ టెలివిజన్ ఇంటర్వ్యూలో ప్రసంగిస్తూ ఉభయదేశాల మధ్య పర్వదినమైత్రి చిరకాలం వర్ధిల్లగలదని తమ ఆశాభావం ప్రకటించారు

ఉభయదేశాలకు ప్రపంచ శాంతికృషిచేయడం సాధ్యమయమని ఆయన అన్నారు

శాంతికి ప్రమాదమేర్పడే సమయంలో తటస్థంగా ఉండడం సాధ్యం కాదని కూడా శ్రీ కౌల్ అన్నారు.

490 ఏళ్ళనాటి ఖురాన్ ప్రతి

అయూబ్ ఖాన్‌కు లెబనాన్ ప్రధాని బహూకరణ

కరాచి, జనవరి 27 (ఎ పి)

490 సంవత్సరాల క్రితం సువర్ణాక్షరాలతో వ్రాయబడిన కురాన్ ప్రతిని లెబనాన్ ప్రధాని రషీద్ కరామి నిన్న ప్రెసిడెంట్ అయూబ్ ఖాన్‌కు బహూకరించారు

అయూబ్ ఖాన్ ఆ గ్రంథాన్ని కళ్ళకు అద్దుకొని గౌరవ పూర్వకంగా దానిని చుంబించారు

అంతకు పూర్వం అయూబ్ ఖాన్ వెండితో తయారు చేసిన కాఫీ సెట్టును లెబనాన్ ప్రధానికి బహూకరించారు. లెబనాన్ ప్రధాని బృందంలోని సభ్యులకు కూడా అయూబ్ ఖాన్ కానుకలు యిచ్చారు

పాకిస్తాన్ ముఠాచే భారతీయుని అపహరణ

కూచ్‌బిహార్, జనవరి 27

కూచ్‌బిహార్ జిల్లాదినహాట్ పోలీసు స్టేషన్ పరిధిలోని కలమతి గ్రామానికి చెందిన ఒక భారతీయుడిని పాకిస్తాను ముఠా అపహరించినట్టు అధికారికంగా తెలియవచ్చింది

దేశవ్యాప్తంగా రిపబ్లిక్ దినోత్సవాలు

(1వ పేజీ తరువాయి)

చెందిన పలువురు వైమానికులు కూడా యీ ఉత్సవాలను తిలకించారు

ఆర్థిక దళం వెంటరాగా అధికారులాంఛనాలతో రాష్ట్రపతి రాజఘాట్‌లో వందన స్వీకారం చేసేక వద్దకు చేరుకొనడంతో ఉదయం 10.30 గంటలకు ఢిల్లీలో రిపబ్లిక్ దినోత్సవాలు ప్రారంభమైనాయి ప్రధాని నెహ్రూ రక్షణ మంత్రి శ్రీ చవాన్ రాష్ట్రపతికి స్వాగతం చెప్పారు

ఢిల్లీ రాజస్థాన్ ప్రాంతీయ సైనికాధికారి మేజర్ జనరల్ భగవతిసింగ్ సైనిక విన్యాసాలకు నాయకత్వం వహించారు

జాతీయ అత్యవసర పరిస్థితి కారణంగా, ప్రతియేటా మామూలుగా ఉంటున్న ప్రత్యేక ఆకర్షణలు యీ సంవత్సరం లేవు వైమానిక విన్యాసం కాని జానపద నృత్యాలు కాని లేవు అయితే కొన్ని కారణాల వల్ల యీ సంవత్సరం ఉత్సవాలకు ప్రత్యేకత సమకూరింది రకరకాల దుస్తులతో పార్లమెంటు సభ్యులు అధ్యాపకులు పారిశ్రామిక, కార్మికులు మహిళలు, సంఘసేవకులు హోంగార్డులు, విద్యార్థులు, నర్సులు మొదలైన అన్ని వర్గాలకు చెందిన లక్ష మంది ప్రజలు జాతీయ గీతాన్ని ఆలాపిస్తూ పెరేడ్ జరపడం యీ ఏడాది ప్రత్యేకత,

పెరేడ్ అగ్రభాగంలో త్రివిధ బలాలకు చెందిన సాయుధ సైనికులు వారి వెనుక ప్రాంతీయ సైనిక సభ్యులు మాజీ సైనికులు, పోలీసులు, రైల్వే రక్షకదళ సభ్యులు. యన్. సి. సి దళ సభ్యులు, హోంగార్డులు, విద్యార్థులు పాల్గొన్నారు

రాష్ట్రపతి విందు

రిపబ్లిక్ దినోత్సవ సందర్భంగా రాష్ట్రపతి డాక్టరు రాధాకృష్ణన్ నిన్న సాయంత్రం విందుచేశారు. ప్రిన్స్ నరోదం సిహనౌక్ ఆయన పత్నీమణి ముఖ్య అతిథులుగా విందుకు హాజరైనారు.

కేంద్ర మంత్రివర్గ సభ్యులు దౌత్య ప్రతినిధులు, త్రివిధ సేనాధిపతులు పార్లమెంటు సభ్యులు, ఉన్నత సివిల్ సైనిక అధికారులు పుర ప్రముఖులు మొదలైన సవారు ఆరువేల మందికి పైగా విందుకు హాజరైనారు.

రాష్ట్రంలో రిపబ్లిక్ దినోత్సవ వేడుకలు

హైదరాబాదు. జనవరి 27

నగరంలో సికింద్రాబాదు పెరేడ్ మైదానంలో జరిగిన విన్యాస ప్రదర్శనంలో గవర్నర్ శ్రీ యస్. యం శ్రీనగేశ్ సైనిక వందన స్వీకరించారు.

సైనిక విన్యాసంలో రాష్ట్ర సాయుధ పోలీసుదళం. అగ్నిమాపక దళం, యన్. సి. సి సభ్యులు పాల్గొన్నారు.

జంట నగరాలలో నాలుగురోడ్ల కూడలి స్థలాలను త్రివర్ణ పతాకాలతోను తోరణాలతోను ముచ్చటగా అలంకరించారు.

సాయంత్రం గవర్నరు శ్రీమతి రాజకుమారి శ్రీ నగేశ్ రాజభవన్‌లో ఏర్పాటుచేసిన విందుకు రెండువేల మంది అతిథులు హాజరైనారు.

మహారాష్ట్ర

బొంబాయి జనవరి 27

బొంబాయిలో రిపబ్లిక్ దినోత్సవాలు ఎప్పటివలె ఉత్సాహభరితంగా జరిపారు కాని అత్యవసర పరిస్థితి కారణంగా యీ ఏడాది ఉత్సవాలు అతి నిరాడంబరంగా జరిగాయి

నగరంలోని వివిధ ప్రాంతాలలో అనేకచోట్ల పతాకవందనం చేశారు.

రాష్ట్ర గవర్నర్ శ్రీమతి విజయలక్ష్మి పండిట్ సచివాలయంలో పతాకావిష్కరణం జరిపారు. అత్యవసర పరిస్థితి కారణంగా యీ సంవత్సరం యీ ఉత్సవాలకు ఎవ్వరికీ అధికారికంగా ఆహ్వానాలు పంపలేదు

నగర పాఠశాలలకు చెందిన లక్షా యిరవై వేల మంది విద్యార్థులు శివాజీ పార్కులో జరిపిన పెరేడ్‌లో గవర్నర్ శ్రీమతి విజయలక్ష్మి వందనం స్వీకరించారు అయిదు లక్షల మంది యీ పెరేడ్‌ను తిలకించారు.

దేశసమైక్యత స్వాతంత్ర్యం గౌరవాలను రక్షించడానికి కష్టించి పనిచేయవలసిందని గవర్నరు ముఖ్యమంత్రి, రాష్ట్రమంత్రులు ప్రజలనుద్దేశించి ప్రసంగించారు

పశ్చిమ బెంగాల్

కలకత్తా జనవరి 27

కలకత్తా మైదానంలో నిన్న ఉదయం జరిగిన రిపబ్లిక్ దినోత్సవ పెరేడ్‌లో పశ్చిమ బెంగాల్ గవర్నర్ శ్రీమతి పద్మజానాయుడు వందనం స్వీకరించారు

తూర్పు ప్రాంతం రైఫిల్ దళం రాష్ట్ర పోలీసు దళం. హోంగార్డులు యన్ సి సి. దళం 22 యితర దళాలు యీ విన్యాస ప్రదర్శనంలో పాల్గొన్నారు

వెనుకటివలె కాకుండా యీ ఏడాది ఉత్సవాలు అతి నిరాడంబరంగా జరిగాయి అత్యవసర పరిస్థితి కారణంగా [illegible] ప్రజలు

మొదలైన వేడుకలకు యీ సంవత్సరం స్వస్తి చెప్పారు

కలకత్తా నగరం వివిధ ప్రాంతాలలో పతాకావిష్కరణోత్సవాలు జరిపి చైనా దురాక్రమణదారుల నుండి మాతృదేశ సంరక్షణకు దీక్షా స్వీకారం చేశారు.

రాష్ట్రంలోని అన్ని గ్రామాలలో గ్రామీణ పబ్లిక్ దళాలకు ప్రారంభోత్సవం జరిగింది. జిలా ముఖ్యపట్టణాలలో పోలీసు పెరేడ్‌లు జరిగినట్టు వార్తలు అందాయి

వామపక్షాల సంయుక్త ఆధ్వర్యంలో కలకత్తా మైదానంలో బహిరంగ సభ జరిగింది అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ అధ్యక్షుడు శ్రీ హేమంత బోసు అధ్యక్షత వహించారు. దేశరక్షణ నిమిత్తం సాధన సంపత్తిని సమీకరించవలసిందిగా ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు

పశ్చిమ బెంగాలు రక్షణ సంఘం మధ్యాహ్నం పెరేడ్ మైదానంలో బహిరంగ సభ జరిపారు గవర్నర్ శ్రీమతి పద్మజానాయుడు అధ్యక్షత వహించారు

భారత భూభాగం నుండి చైనా దురాక్రమణ దారులను వెళ్ళగొట్టేటకు స్వచ్ఛందంగా శ్రమదానం రక్తదానం చేయుటకు. మాతృభూమి రక్షణకై సకల త్యాగాలు చేయడానికి సంసిద్ధత ప్రకటిస్తూ బహిరంగసభలో దీక్షాస్వీకారం చేశారు

బీహార్

పాట్నా జనవరి 27

పాట్నాలో నిన్న ఉదయం సైనికులు పోలీసులు. హోంగార్డులు, యన్ సి సి సభ్యులు. గ్రామపంచాయితీ అధ్యక్షులు సంయుక్తంగా జరిపిన రిపబ్లిక్ దినోత్సవ పెరేడ్‌ను 50వేల మంది ప్రజలు తిలకించారు

రాష్ట్ర గవర్నర్ శ్రీయుత్ అనంతశయనం అయ్యంగార్, పతాకావిష్కరణం జరిపి సైనిక వందనం స్వీకరించారు

రాష్ట్రమంత్రులు హైకోర్టు న్యాయమూర్తులు, శాసన సభ్యులు, ఉన్నతాధికారులు యీఉత్సవాలకి హాజరైనారు.

ప్రదేశ్ కాంగ్రెస్ ప్రధాన కార్యాలయం ఉన్న సదాకత్ ఆశ్రమంలో పి సి సి అధ్యక్షుడు పండిట్ రాజేంద్ర మిశ్రా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు పాట్నాలో ప్రభుత్వ భవనాలు, గృహాలపై జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు,

జాతీయ అత్యవసర పరిస్థితి కారణంగా యీ సంవత్సరం రిపబ్లిక్ దినోత్సవాలు అతి నిరాడంబరంగా జరిగాయి. ప్రభుత్వ భవనాలపై దీపాలంకరణకు స్వస్తి చెప్పారు.

మద్య విక్రయ శాలలు కసాయి దుకాణాలను నిన్న మూసివేశారు.

అస్సాం

షిల్లాంగ్, జనవరి 27

నేఫాలో చైనా దురాక్రమణ తర్వాత వచ్చిన 14 వ రిపబ్లిక్ దినోత్సవాలకు అస్సాం ప్రజలు తండోప తండాలుగా హాజరైనారు.

షిల్లాంగ్‌లో జరిగిన సైనిక విన్యాస ప్రదర్శనానికి కొండజాతి ప్రజలు అత్యధిక సంఖ్యలో హాజరైనారు రాష్ట్ర గవర్నర్ శ్రీ విష్ణు సహాయ్ సైనిక వందనం స్వీకరించారు

చైనా దురాక్రమణ మూలంగా జాతి మనుగడకే ఉపద్రవం సంభవించిన యీ సమయంలో ప్రజలందరు ఏకకంఠంతో మన నాయకుని బలపరచవలసిందిగా గవర్నరు ఉద్బోధించారు.

అస్సాం కొండజాతి ప్రజల సహకారాన్ని ఆయన ప్రశంసించారు.

ప్రతియింటిపై త్రివర్ణ పతాకం రెపరెపలాడుతూ షిల్లాంగ్ పట్టణంలో నిన్న పండుగ శోభ వెల్లి వెరిసింది.

గౌహతి కోర్టు మైదానంలో నిన్న ఉదయం జరిగిన రిపబ్లిక్ పెరేడ్‌కు 15 వేల మంది స్త్రీ పురుషులు పిల్లలు హాజరైనారు.

అస్సాం విద్యాశాఖ మంత్రి శ్రీ దేవకాంత బారువా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి. వందన స్వీకారం చేశారు.

సైనిక దళం. రాష్ట్ర పోలీసు దళం ఆంధ్ర పోలీసు దళం ప్రాంతీయ సైనిక దళం హోంగార్డులు, యన్ సి.సి.దళ పాల్గొన్నారు

పంజాబ్

చండీగఢ్ జనవరి 27

జాతీయ పతాకావిష్కరణం, పవిత్ర మాతృభూమి నుండి చైనా దురాక్రమణ దారులను గెంటివేయాలన్న దీక్షా సంకల్పం పునరుద్ఘాటనలు నిన్న యిక్కడ జరిగిన రిపబ్లిక్ దినోత్సవాల ప్రత్యేకత

రాష్ట్ర గవర్నర్ శ్రీ పట్టం థాను పిళ్ళై పతాకాన్ని ఆవిష్కరించి. పెరేడ్‌లో సైనికవందనం స్వీకరించారు ప్రశంసనీయమైన సేవచేసి నందుకుగాను పదముగురు పోలీసు ఉద్యోగులకు గవర్నరు పతకాలను బహూకరించారు.

రాజస్థాన్

జైపూర్ జనవరి 26

రాజసాహి సచివాలయ మైదానంలో నిన్న జరిగిన రిపబ్లిక్ పెరేడ్‌ను [illegible] తిలకించారు. రాష్ట్ర గవర్నర్ శ్రీ విష్ణు సహాయ్ సైనిక వందనం స్వీకరించారు

సైనిక దళం. రాష్ట్ర పోలీసు దళం ఆంధ్ర పోలీసు దళం ప్రాంతీయ సైనిక దళం హోంగార్డులు, యన్ సి.సి.దళ పాల్గొన్నారు

పంజాబ్

చండీగఢ్ జనవరి 27

జాతీయ పతాకావిష్కరణం, పవిత్ర మాతృభూమి నుండి చైనా దురాక్రమణ దారులను గెంటివేయాలన్న దీక్షా సంకల్పం పునరుద్ఘాటనలు నిన్న యిక్కడ జరిగిన రిపబ్లిక్ దినోత్సవాల ప్రత్యేకత

రాష్ట్ర గవర్నర్ శ్రీ పట్టం థాను పిళ్ళై పతాకాన్ని ఆవిష్కరించి. పెరేడ్‌లో సైనికవందనం స్వీకరించారు ప్రశంసనీయమైన సేవచేసి నందుకుగాను పదముగురు పోలీసు ఉద్యోగులకు గవర్నరు పతకాలను బహూకరించారు.

ఇండియాకు అనుకూలంగా వున్న కొలంబో ప్రతిపాదనలు

గార్డియన్ పత్రిక సంపాదకీయం

న్యూఢిల్లీ, జనవరి 27

కొలంబో మహాసభ ప్రతిపాదనలు చైనా వాదానికి కంటే భారతీయ వాదానికే దగ్గరగా వున్నాయని బ్రిటిష్ పత్రిక "గార్డియన్" వ్యాఖ్యానించింది

ఆ పత్రిక సంపాదకీయంలో యింకా యీ విషయాలున్నాయి.

"చైనీయులు యుద్ధ విరమణను ప్రకటించినప్పుడు ఉభయ సభలు యథార్థ స్వాధీనపు రేఖకు 20 కిలోమీటర్ల వెనక్కుతమ దళాలను ఉపసంహరించుకోవాలని పెకింగ్ కోరింది. ఈ షరతు భారత దేశానికి అనుకూలమయినది కాదు

కాని కొలంబో ప్రతిపాదనల క్రింద చైనా దళాలే ఉపసంహరించుకోవలసి వుంటుంది భారతదళాలు ఈశాన్య సరిహద్దు ఏజెన్సీ ప్రాంతాలలో మెక్‌మహాన్ రేఖవరకూ వెళ్ళవచ్చును లడఖ్‌లో వారు వున్నచోటనే వుండవచ్చును కాని చెనియులు మాత్రం లడఖ్‌లో యుద్ధవిరమణ రేఖకు 20 కిలోమీటర్లు వెనక్కుతగ్గి నిసైనిక మండలాన్ని ఏర్పాటు చేయాలి.

ఉభయపక్షాల మధ్య సంప్రదింపులు ప్రారంభించడానికి భారతదేశం పెట్టిన షరతులకు యీ ప్రతిపాదనలు దగ్గరగా వున్నాయి."

గవర్నర్ డాక్టర్ సంపూర్ణానంద పతాకావిష్కరణం జరిపి. సైనిక వందనం స్వీకరించారు

ఆరుగురు పోలీసు ఉద్యోగులకు గవర్నరు పతకాలను బహూకరించారు.

మదాసు

మద్రాసు జనవరి 27

మెరినాబీచ్‌లో సైనికదళం, రాష్ట్ర పోలీసులు యన్. సి. సి. దళం నిన్న జరిపిన రిపబ్లిక్ పెరేడ్‌లో రాష్ట్రగవర్నర్ శ్రీ విష్ణురామ్‌మేథీ సైనికవందనం స్వీకరించారు.

రాష్ట్రం సాధించిన అభివృద్ధికిసూచకంగా ప్రతియేటా రిపబ్లిక్ ఉత్సవాలలో ప్రదర్శిస్తున్న అలంకృత శకటాలకు అత్యవసర పరిస్థితి కారణంగా యీ సంవత్సరం స్వస్తి చెప్పారు.

దేశ స్వాతంత్ర్య రక్షణకు ఎట్టి త్యాగాలకైనా సిద్ధంగా ఉండాలని ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

యుద్ధవిరమణ ప్రతిపాదనవల్ల ప్రజలు తమ రక్షణకృషిని ఏమాత్రం సడలించరాదని "సత్యమూర్తి భవన్"లో జరిగిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ శ్రీకామరాజ్ విజ్ఞప్తి చేశారు.

నాగాలాండ్

కోహిమా, జనవరి 27

నాగా ప్రాంతంలో వివిధ చోట్ల నిన్న జరిగిన రిపబ్లిక్ దినోత్సవాలలో ఎన్ని కష్టాలకైనా ఓర్చి చైనా దురాక్రమణ దారులను గెంటివేయాలన్న ప్రజల దృఢ సంకల్పాన్ని పునరుద్ఘాటించడం జరిగింది

నాగాలాండ్ కార్య నిర్వాహక మండలి ప్రధానాధికారి శ్రీ షిలూ అవో పెరేడ్‌లో సైనిక వందనం స్వీకరించారు

నాగా ప్రాంతంలో అభివృద్ధి పథకాలకు వచ్చే ఆర్థిక సంవత్సరంలో మూడు కోట్లు ఖర్చుపెట్టగలరని ఆయన తెలియజేశారు

విప్రోహ చర్యలను ప్రభుత్వం ఏ మాత్రం సహించదని కార్యనిర్వాహక మండలి సభ్యుడు అకుం ఇమ్‌లాంగ్ రేడియో ఉపన్యాసంలో నాగా విప్రోహులను హెచ్చరించారు.

శాంతి భద్రతలను నెలకొల్పుటకు ప్రతిజ్ఞా స్వీకారం చేసినట్లు నాగా ప్రాంతంలోని యితర చోట్ల నుండి వార్తలు అందాయి.

విదేశాలలో రిపబ్లిక్ దినోత్సవాలు

రంగూన్, జనవరి 27

భారత రాయబారి నివాసంలో జరిపిన రిపబ్లిక్ దినోత్సవాలకు పలువురు భారతీయులు హాజరైనారు. జాతీయ గీతాన్ని ఆలాపిస్తూ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించడం జరిగింది.

బర్మాలో భారత రాయబారి శ్రీ ఆర్. యస్. మణి రాష్ట్రపతి రిపబ్లిక్ దినోత్సవ సందేశాన్ని చదివారు.

రాష్ట్రపతి సందేశాన్ని, జనరల్ నేవిన్ శుభాకాంక్షల సందేశాన్ని బర్మా పత్రికలు నిన్న ప్రకటించాయి.

సిలోన్

కొలంబో, జనవరి 27

భారత హైకమిషనర్ కార్యాలయంలో నిన్న ఉదయం జరిగిన రిపబ్లిక్ దినోత్సవాలలో పలువురు భారతీయులు పాల్గొన్నారు.

భారత హైకమిషనర్ శ్రీ బి. కె. కపూర్ రాష్ట్రపతి సందేశాన్ని చదివి, త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆ తర్వాత అక్కడ ఉన్న వారందరు జాతీయ గీతాన్ని ఆలాపించారు.

సిలోన్‌లో సెలూన్లు నడుపుతున్న 200 మంది భారతీయులు రక్షణనిధికి సేకరించిన 1701-75 రూపాయల చెక్కును డెమొక్రాటిక్ వర్కర్స్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీఅజీజ్ హైకమిషనర్‌కు బహూకరించారు.

గవర్నర్ ప్రసంగం

[1వ పేజీ తరువాయి]

స్వాతంత్ర్యాన్ని సంపాదించిన తరువాత వెనుకబడ్డ మన దేశాన్ని ఆధునిక పారిశ్రామిక దేశంగా మార్చడానికి,జాతీయ సంపదను న్యాయ యుతంగా పంపిణీ చేసి ప్రతి పౌరునికి సమంజసమైన జీవన స్థాయి కల్పించే ఉద్దేశంతో సోషలిస్టు సమాజ వ్యవస్థను స్థాపించటానికి మన స్ఫూర్తిగా పూను కొన్నాం.

"ఈ విషయంలో మన ఆశయాలన్నీ రాజ్యాంగంలోని రాష్ట్ర విధానపు ఆదేశిక సూత్రాలలో రూపొందించడం వున్నాయి ఈ దేశంలో ప్రజలకు సాంఘిక ఆర్థిక, రాజకీయ న్యాయం కలుగజేస్తూ సాంఘిక భద్రతను నెలకొల్పడానికి రాష్ట్రం కృషిచేయాలన్నది ఈ ఆదేశిక సూత్రాలలో అత్యంత ప్రధానమైనది మన జాతీయ శక్తిసోమతులను సహజ సంపదలనూ మానవ సంపదనూ సాధ్యమైనంత ఉత్తమ పద్ధతిలో అభివృద్ధి పరచడానికి మన పంచవర్ష ప్రణాళికలు రూపొందించబడ్డాయి ప్రతిపౌరుడూ పరిపూర్ణమైన జీవితాన్ని గడపడానికి తనకు గల సహజ నైపుణ్యాన్ని వినియోగించుకో గలందులకై సాధ్యమైనంత వరకూ అతనికి అవకాశాలు కల్పించడానికి ఈ పంచవర్ష ప్రణాళికలు తోడ్పడుతాయి ఇదివరకే రెండు పంచవర్ష ప్రణాళికలు పూర్తి అయినాయి మనం ప్రజాస్వామిక సూత్రాలకు కట్టుబడినవిధానాన్ని అనుసరించాలని ప్రజాభీష్టానుసారంగా ప్రభుత్వంనడుస్తుంది వ్యక్తి స్వాతంత్ర్యం హోదా పరిమితం చేయబడుతాయి అన్నివర్గాల ప్రజలు అహర్నిశ్రమలకు అవకాశం కల్పించేందుకై దేశమంతటా పంచాయతీరాజ్ వ్యవస్థను ప్రవేశపెట్టాం పరిపాలనా బాధ్యత పౌరులకే అప్పగించబడింది తమ సౌభాగ్యాన్ని వారే తీర్చిదిద్దుకోగలరు. ఆనేక సంవత్సరాలుగా విదేశీ పరిపాలనా ఫలితంగా ప్రజల్లో పాతుకుపోయిన జడత్వాన్ని విదలించుకోవడానికి పంచాయతీరాజ్ విధానం తోడ్పడుతుంది మనల్ని పూర్వం పరిపాలించిన వారితో నేనూ ఇతరప్రపంచ దేశాలన్నింటితోనూ మనం మిత్రత్వ సంబంధాలు కల్పించుకొన్నాం. ప్రపంచ జాతులన్ని తమకుతోచిన విధంగా జీవిత విధానాన్ని అనుసరిస్తూనే శాంతి సౌభాగ్యాలు నెలకొల్పడంలో పరస్పరం సహకరించడానికై పంచశీల సూత్రాలను ఏర్పాటుచేశాం. నేటి ప్రపంచ రాజకీయాలలో ముఖ్యంగా చిన్న దేశాలు కొత్తగా స్వాతంత్ర్యం పొందిన దేశాలు ఏ కూటమిలోనూ చేరకుండా ఆలీన విధానాన్ని అనుసరించడం అవసరమని గుర్తించబడిందంటే ప్రపంచ రాజ్యాలలో మన ప్రధాన మంత్రి మాటకు గల విలువే అందుకు కారణం.

గర్వించ దగినంత అభివృద్ధి విధానం

"ఈ కొద్ది సంవత్సరాల కాలంలో బాల్యావస్థలో నున్న మన రిపబ్లిక్ సాధించిన ప్రగతిని, ప్రపంచ ప్రజల అభివృద్ధికై వహించిన పాత్రనూ నింపాదిగా లోకనంచేస్తే, మనం గర్వపడటం న్యాయమే, చైనా ఆకస్మికంగా మన ఉత్తర సరిహద్దులపై దాడి చేసింది. స్వాతంత్ర్యం వచ్చాక, మనకు కలిగిన గొప్ప విషాద సంఘటన ఇది.

"1962 అక్టోబరులో మన ఉత్తర సరిహద్దులపై చైనా దురాక్రమణ జరపడం భారతదేశ చరిత్రలో కనీ వినీ ఎరుగని విషయం. 1947లో మనకు స్వాతంత్ర్యం లభించిన తర్వాత మనకు సంబంధించి నంతవరకు సామ్రాజ్యవాద వివత్తు గతానికి చెందిన విషయం శకాబ్దాల తరబడి చైనా వారితో మనకు మైత్రి ఉందనందువల్ల మన ఉత్తర సరిహద్దులకు రక్షణ అవసరమని మనం ఎప్పుడూ తలంచలేదు. మనకు స్వాతంత్ర్యం లభించిన రెండు సంవత్సరాల తర్వాతనో తరాజ్యాన్ని నెలకొల్పుకున్న చైనీయులు, మేము మీ స్నేహితులమనీ. వివిధ సమయాలలో దేశ సరిహద్దులను వివిధ రీతులుగా ప్రకటించుకు కేవలం మ్యాపులలోని అచ్చుపొరపాట్లు మాత్రమేనని వారు మనకు హామీ ఇస్తూవచ్చారు. పంచప్రదింపులు కొనసాగుతున్న తరుణంలో వారి సైన్యాలు హఠాత్తుగా మనపైదాడి జరపడం ప్రారంభించాయి స్వాతంత్ర్యం లభించిన తర్వాత 15 సంవత్సరాల నుండి దేశాన్ని శాంతియుత మార్గాన పునర్నిర్మించు కోవడానికి ప్రయత్నించడంలో యెన్నో కష్టాలను దేశం ఎదుర్కొంటున్నది అయితే చైనా దురాక్రమణ అన్నిటి కన్నా మించిన పెద్ద అఘాతం. మన దేశ సమగ్రతకూ, అభివృద్ధికీ అనుకోకుండా క్రొత్తగా యెదురైన యీ ప్రమాదం మనకు ఒక సవాలు.మనశక్తి పరీక్షకు ఒక అవకాశం కూడా నూ ఇదొక సవాలు ఎందుకంటున్నానంటే మన జాతీయ శక్తికి ఇది పరీక్షవంటిది. మనం స్వాతంత్ర్యానికి అర్హులమని ప్రజాస్వామ్యం ద్వారా జాతిని పునర్నిర్మించడమేగాక దేశ సమగ్రతకూ, స్వాతంత్ర్యానికి ముప్పు వాటిల్లిన సమయంలో యీ సూత్రాన వాటిల్లిన శక్తి వంతంగా యెదుర్కోగలమని కూడా ప్రపంచానికి నిరూపించాల్సి ఉంది, సంతృప్తి స్వధర్మ విశ్వాసం ప్రశాంతి నుండి మేల్కొనే అవకాశం దీనివల్ల కలిగింది. ఉపజాతియ భావాలు, భాషాప్రాంతీయ విషయక వ్యామోహం, కుల తత్వాలు, ఇతర వివాదాల కారణంగా జాతి సమగ్రతకు ప్రమాదం యేర్పడే మాచవలు దీనివల్ల నశించిపోతాయి అవకాశం కలిగింది. వ్యవిషయాలను వ్యక్తిగత విలువలను, ప్రాంతీయ విషయాలను వెనక్కు నెట్టి మొత్తం దేశానికి సంబంధించిన విషయాలకు ప్రాధాన్యం ఇచ్చే అవకాశము లభించింది.

"మాతృభూమికి యేర్పడిన యీ విపత్కర సమయంలో నేను యే విధంగా సహాయకారిని కాగలను? మన స్వాతంత్ర్యాన్ని దేశ సమగ్రతను కాపాడడానికి నేనేవిధంగా తోడ్పడగలను? అనే ప్రశ్నలను యిప్పుడు ప్రతి ఒక్కరూ ఎవరికి వారు సహజంగా వేసుకొంటారు. ప్రస్తుత అత్యయిక పరిస్థితిలో ప్రతివర్గానికి కొన్ని ప్రత్యేకమైన బాధ్యతలు ఉన్నాయి అయితే జాతి ధైర్యస్థైర్యాలను ఉన్నతస్థాయిలో ఉంచడం, రక్షణకు అవసరమైన ఆర్థిక సాఫల్యాన్ని పెంపొందించేయడం డబ్బు రక్షణ, శ్రమదానాలు చేయడం వంటి మరికొన్ని సాధారణ బాధ్యతలు ప్రతి పౌరులందరికి ఉన్నాయి మన విద్యుక్త ధర్మాన్ని మనం నిర్వర్తించడం మన మొదటి కర్తవ్యమని నేను భావిస్తున్నాను మనం ఎక్కడ ఉన్నా ఏ హోదాలో వున్నా, మన స్వాతంత్ర్యం కొరకు, మన భద్రత కొరకు యుద్ధభూమిలో ప్రాణాలు కోల్పోయిన వీరులనూ, తమ ప్రాణాలను అర్పించడానికి సిద్ధంగా ఉన్న మన రక్షణ దళాలనూ దృష్టిలో ఉంచుకొని మన కర్తవ్యాన్ని మరింత దీక్షతో నెరవేర్చాలి వారికి అంతగా మనం ఉన్నామనీ యుద్ధ ప్రయత్నాలకు మనమూ చేయూత ఇస్తున్నామనీ వారికి మనం హామీ ఇవ్వాలి. ధన, కనక. ఆభరణాలను స్వస్వాన్ని జాతీయ రక్షణనిధికి విరాళాలుగా ఇచ్చి యీ విధంగా తోడ్పడాలి. ప్రభుత్వం జారీచేసిన వివిధ రుణాలలో మనం పెట్టుబడి పెట్టాలి. హిమాలయ పర్వత శిఖర ప్రాంతాలలో అనుకూల వాతావరణంలో శత్రువులతో పోరాడుతున్న మన సైనికులకు కావలసిన అన్ని వస్తువులను ప్రభుత్వం సరఫరా చేయగలగడానికై యీ విధంగా తోడ్పడాలి. అవసుల కుటుంబాల సంరక్షణకు మనం సాధ్యమయినంత కృషి జరపాలి. దేశాన్ని పటిష్టంగా ఉంచడానికి వీలుగా పారిశ్రామిక వ్యవసాయ ఉత్పత్తులను మనం అధికం చేయాలి. యీ క్లిష్ట పరిస్థితిలో కార్మికులకు. యజమానులకు ప్రత్యేకమైన బాధ్యతలు ఉన్నాయని వేరే చెప్పాల్సిన అవసరం లేదు. ఉత్పత్తులను అధికంచేయడంలోనూ, పారిశ్రామిక ప్రశాంతతను నెలకొల్పడంలోనూ ఉత్పత్తులు సహకారంలో వాణిజ్య వర్గాలు కూడా సాంఘిక చైతన్యాన్ని ప్రదర్శించాలి యెందుకంటె పటిష్టమైన ఆర్థిక సౌష్టవం లేనిదే బలవంతుడైన శత్రువును ఎదుర్కొనడానికి వీలుగా రక్షణ వ్యవస్థను పటిష్టంగా ఉంచడం సాధ్యం కాదు ప్రతి పురుషుడు, ప్రతి స్త్రీకూడా దేశంలో మనం ఏర్పరుచుకున్న ప్రభుత్వం యెడల సంపూర్ణమైన భక్తి విశ్వాసాలను ప్రకటించడం దేశస్వాతంత్ర్య పరిరక్షణకై చేసే కావలాకు వ్యక్తిగతమైన అసౌకర్యాలను వక్తిగత స్వేచ్ఛకు ఏర్పడే స్వల్పమైన అంతరాయాలను లెక్క చేయకుండా బద్ధులై వుండటం కూడా అవసరం యుద్ధకాలంలో ఈ విధమైన పరిమితులను విధించడం తప్పనిపరి అవుతుంది. సుస్థిరమైన, పటిష్టమైన ప్రభుత్వానికి వుండే పరువు ప్రతిష్టలు కాపాడటానికి, సమర్థవంతమైన పరిపాలన కొనసాగడానికి సంఘ విద్రోహక శక్తులను అరికట్టడం అవసరం. కనుక దేశంలోని సుస్థిరమైన ప్రభుత్వానికి చేయూత నివ్వడం ప్రతిఒక్కరి కర్తవ్యం. ప్రస్తుత తరుణంలో సాధారణ పౌరులుగా మనంచేసే త్యాగంకూడా అధికం కాదు. "దేశమే నశిస్తే ఇక బ్రతికిఉండే దెవరు. దేశం క్షేమంగా వుంటే ఎవరు మాత్రం జీవించరు" అన్న సూక్తిని మనం మరవకూడదు. కాబట్టి మనదేశం ఎదుర్కొంటున్న గొప్ప ప్రమాదాన్ని గుర్తించి మన భూభాగం మంచి దురాక్రమణ దారుని తరిమివేయడానికి అవసరమైన బృహత్తర కృషిలో పూర్తిగా పాల్గొని భవిష్యత్తులో దేశస్వాతంత్ర్యానికి, సమగ్రతకూ ఏర్పడే ఎటువంటి ప్రమాదాన్ని యినాతకూడ మే నిర్మూలించడం జరుగుతుందని చాటవలసిందిగా నేను యావన్మందికీ విజ్ఞప్తి చేస్తున్నాను.

"చాలా మంది ప్రజలు ప్రత్యేకంగా గ్రామీణ ప్రాంతాలవారు ఈ రోజున తీసుకునే ప్రతిజ్ఞను గురించి యీ సందర్భంలో ప్రస్తావించ వలసివుంది. నేటి మంచి మన గ్రామీణ ప్రదేశాలలో గ్రామీణ స్వచ్ఛంద సేవక దళం, రక్షణ శ్రామిక బ్యాంకు పథకాలను ప్రారంభిస్తున్నారు. ఈ పథకాల ముఖ్యనిర్మాణాలను గురించి మీలో చాలామందికి తెలిసివుంటుంది.

"దేశం ఎదుర్కొంటున్న ప్రమాదాన్ని ప్రజలు గుర్తించే చేయడానికి, మన ప్రధాన మంత్రి పిలుపునందుకొని దేశప్రజలు చూపినట్టి అనేక మైన ఉత్సాహాన్ని కార్యరూపకడతో కూడిన మార్గంలో వినియోగించుకోడాని దేశ మంతటా ఉత్పత్తులను పెంపొందించడానికి ఇవి ఉద్దేశించబడినాయి.

"భారత సైన్యంలో మూడు దళాలకు సైగా పనిచేసే మహదవకాశం వాకు కలిగింది. మన సైనికుల పట్ల [illegible] ఎప్పుడూ కూడా సడలలేదు. పోగా వారి ధైర్యస్థయిర్యాలు కార్యశీలతతో కూడిన పట్టుదల అవసరమైన. త్యాగబుద్ధి, నిస్వార్థత, నేవా పరాయణతన నిరంతరం క్లాఘనీయమైనవి సైన్యంలో చేరి, దురాక్రమణ దారును తరిమివేసే కృషిలో భాగస్వాములు కావలసిందిగా దేహదార్ఢ్యగల పురుషులందరికి నేను విజ్ఞప్తి చేస్తున్నాను సైన్యంలో చేనికితీసిపోని మంచి అవకాశాలు వారికి వుంటాయి. ఇతర వృత్తి ఉద్యోగాలలో స్థిరపడిన వారు హోంగార్డ్స్, ప్రాంతీయ సైనిక దళాలలో చేరి దేశస్వాతంత్ర్య పరిరక్షణకు తోడ్పడాలి. దేశస్త్రీలు కూడా నర్సులుగా శిక్షణ పొందడం ద్వారా, సైనిక దళాపికు పొకర్యాలు కల్పించడంలో తోడ్పడడం ద్వారా, వర్గీయ చికిత్స హోంనర్సింగ్ లలో శిక్షణ పొందడం ద్వారా అనేక విధాలుగా తోడ్పడవచ్చు.

"నిజంగా ఇది మనకాక పవిత్రమైన దినం. నేటితో ముగిసిన మన రిపబ్లిక్ పదమూడవ వర్షాత్సవం ఒక విధంగా మనం స్వాతంత్ర్యానంతరం గడచిన అన్ని సంవత్సరాలకంటె అతిముఖ్యమైనది మనం ముందు గడ్డు పరిస్థితులను ఎదుర్కోవలసి వుంది, మనం వాటిని ధైర్యంగానూ పవిత్రమైన మనదేశపు ఉత్తమ పౌరులుగాను ఎదుర్కోవాలి, [illegible] ఇచ్చే సందేశం.

పోలీస్ కంట్రోల్ రూమ్ నిర్వహణ

వివరాలు

హైదరాబాద్, జనవరి 27

ప్రజోపయోగం కొరకై ఏర్పాటు చేసిన పోలీస్ కంట్రోల్ రూమ్ నిర్వహణను గురించి పోలీస్ కమీషనర్ ఈ క్రింది వివరణను తెలుపుతున్నారు.

1956 సంవత్సరము నుండి హైద్రాబాదు పట్టణములో ప్రతమైదానము క్లాక్ టవరు వద్ద పోలీసు కంట్రోల్ రూము యేర్పాటు చేయబడిన సంగతి హైద్రాబాదు. సికింద్రాబాదు జంటనగరాల ప్రజలకు తెలిసియున్న విషయమే. ఈకంట్రోల్ రూము రాత్రింబవళ్ళు పని చేయుచున్నది. అత్యవసరమైన సమయములలో ప్రజలు ధైర్యాదులేని తగు పోలీసు సహాయము పొందుట, ముఖ్

స్వాతంత్ర్య రక్షణకు నిరంతర సన్నద్ధత ఆవశ్యకం

యన్. సి. సి. ఎ. సి. సి. దళాలకు ఉద్బోధ

న్యూఢిల్లీ. జనవరి 27 (పి టి ఐ)

మన మాతృదేశంపై తిరిగి ఎవరూ దాడిచేయడం గాని లేక మన దేశాన్ని అవమానించడానికి యత్నించడానికి గాని అవకాశం లేకుండా ఉండేందుకై రక్షణ కట్టుదిట్టాలను త్వరితంగా పటిష్ఠం చేయడానికి ప్రజలంతా సహాయపడాల్సిందని ప్రధాని నెహ్రూ నేడు విజ్ఞప్తి చేసారు.

దేశ గౌరవ ప్రతిష్ఠలను కాపాడి దేశాన్ని రక్షించే బాధ్యత యావత్తూ ప్రస్తుత తరం వారిపై పడింది. కనుక మన స్వాతంత్ర్యాన్ని పరిరక్షించుకొని విదేశాలనుండి జరిగే ఎటువంటి దురాక్రమణనైనా ఎదుర్కోడానికి మనం ఎల్లప్పుడూ సంసిద్ధులుగా ఉండాలి అని ఆయన అన్నారు.

ఇక్కడి యన్. సి. సి. ఎ. సి. సి. సైనిక దళాలనుద్దేశించి ఆయన ప్రసంగిస్తూ నిరంతర అప్రమత్తతే స్వాతంత్ర్యానికి మూలాధారం అని మౌలికదనం, సంతృప్తి చెంది నిర్లక్ష్యం చూపిన ప్రతి జాతీ తన స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను సంపూర్ణంగా కోల్పోయిందని అన్నారు.

చక్కగా యూనిఫారం దుస్తులను ధరించి రెండువేలమందికైగా విద్యార్థి సైనికదళం సభ్యులు ప్రదర్శించిన కవాతు, నృత్య ప్రదర్శనాలను యితరులతోపాటు, కేంద్ర రక్షణ మంత్రి శ్రీ వై. బి. చవాన్, మూడు సైనికదళాల ప్రధాన అధికారులు వీక్షించారు.

ఏటాతనైనికదళాలు ప్రదర్శిస్తున్న కవాతులకు తాము హాజరవుతున్నామనీ శాంతి సైనా దురాక్రమణ దృష్ట్యా ప్రస్తుతం జరుగుతున్న ఈ ప్రదర్శనలకు ఒక ప్రత్యేకమైన ప్రాధాన్యత గలదని శ్రీ నెహ్రూ అన్నారు.

తగిన అర్హతలు, యోగ్యతలు ఉన్న ప్రతిజాతీయులు, బాలికఅవసరం ఈవిద్యార్థి సైనికదళంలో చేరాలి. ఈ సంస్థలలో చేరడం ద్వారా బాధ్యతగల పౌరులుగాను, శౌర్యవంతులైన సైనికులుగాను తాము ఉత్తమ శిక్షణను పొందగలరుఅనీ ఆయన అన్నారు.

సైనా దురాక్రమణ. దేశాన్ని జాగరిత మొనర్చి జీవితపు వాస్తవికతను మనం గుర్తించేట్లుగా చేయడంలో తోడ్పడింది. ఇక మంచీ మనం అవసరమైన నిరంతరం సర్వసన్నద్ధులుగా ఉండి, ఆధునిక ప్రపంచంలో, గౌరవంగా జీవించడానికి స్వేచ్ఛాయుత దేశానికి అవసరమైన అన్ని విషయాలను కూలంకషంగా నేర్చుకోవాలి.

అన్ని జాతులు అప్పుడప్పుడు పరీక్షలను ఎదుర్కోవాల్సి వస్తుంది. గతంలో మా తరంవారు స్వాతంత్ర్య సముపార్జనకు కృషి చేయాల్సి వచ్చింది ప్రస్తుత తరంవారు, భావి తరంవారు ఈ స్వాతంత్ర్యాన్ని పరిరక్షించుకోవాల్సి ఉంటుంది అని ప్రధాని నెహ్రూ అన్నారు.

మానసికంగాను, శారీరకంగాను ఎటువంటి సవాలునైనా ఎదుర్కోడానికి ప్రస్తుత తరం యువకులు సిద్ధంగా ఉండాలి. మానసిక దృక్పథం, శారీరక దృక్పథంకన్నా ప్రధానమైనది స్వేచ్ఛగా జీవించాలని దృఢంగా సంకల్పించిన వ్యక్తికి ప్రపంచంలోని ఏ శక్తి కూడా అడ్డులేదు అని ప్రధాని అన్నారు.

సంకుచిత దృక్పథాలకు యువకులంతా దూరంగా ఉండి, అంతా ఒక కుటుంబానికి చెందిన సభ్యులమన్న భావంతో మెలగాలని, అదే ఐక్యతకు వాస్తవికమైన చిహ్నమని అన్నారు.

భారతదేశంలో అనేక మతాలున్నాయి. కాని నేడు మనది ఒకేమతం అదే మాతృదేశ పరిరక్షణం అని అన్నారు

హిమాలయ పర్వతశ్రేణి దేవాలోని ఏ ఒక్క ప్రాంత ప్రజలకు చెందినది కాదని అది సాంప్రదాయసిద్ధంగా దేశ ప్రజలందరకు చెందినదనీ కనుక వాటి పరిరక్షణ, బాధ్యత పతిపౌరుని పైనా కలదన్న విషయాన్ని విస్మరించరాదని తాము జ్ఞాపకం చేస్తున్నామని ఆయన అన్నారు.

శిక్షణ పొందడానికి, విద్యాసముపార్జనకు దేశంలోని పిల్లలందరికీ సమానావకాశాలను కల్పించాలనే ప్రభుత్వం యత్నిస్తున్నదని అన్నారు.

మన జవానులు పవిత్ర కార్యసాధనలో నిమగ్నులై ఉన్నారనీ. వారికి అన్ని విధాలా అడగా నిలబడటం ప్రజల బాధ్యతఅని అన్నారు.

ముందుగా ప్రధాని శ్రీ నెహ్రూకు విద్యార్థి సైనికదళం గౌరవ సైనిక వందనం సమర్పించారు.

కవాతు ప్రదర్శనల అనంతరం,వివిధ రాష్ట్రాలనుండి వచ్చిన బాలికల సైనికదళం సభ్యుల నృత్య ప్రదర్శనలు జరిగినవి.

భారత వైమానికదళ ఆటల మైదానంపైన శీతాకాలపు సూర్యుడు దేదీప్యమానంగా ప్రకాశిస్తుండగా యన్. సి. సి వైమానిక విభాగానికి చెందిన సభ్యులు నిర్మించిన సమోనా విమానాలు నిర్మలాకాశంపైన ఎగిరినాయి

ఈ కార్యక్రమంలో కల్లా సినియర్ కెడెట్లు ప్రదర్శించిన పోరాట వర్ధతి, అన్ని విధాలా నిజమైన యుద్ధాన్ని స్ఫురణకు తెచ్చి అత్యంతఆకర్షణీయంగా ఉంది.

ఈ సంవత్సరపు ఉత్తమ విద్యార్థి సైనికదళ నాయకుడుగా ఎన్నికైన అహమ్మద్ సిద్దిక్‌కు ప్రధాని చెంది ట్రోఫీని బహూకరించారు.

ఈ సందర్భంలో ప్రధానికి, జాతీయ రక్షణనిధి విభాగం క్రింద లక్ష రూపాయల చెక్కును సమర్పించారు.

శిశు సహాయక సంస్థ నిర్వహిస్తున్న కేంద్రాలలో ఒక దానిని కేంద్ర హోమ్ మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి ఇటీవల సందర్శించినప్పటి దృశ్యం

ప్రభుత్వోద్యోగుల కో ఆపరేటివ్ స్టోర్సు

రాజధానిలో ముఖ్యమంత్రిచే ప్రారంభోత్సవం

హైదరాబాద్, జనవరి 27(యు ఎన్. ఐ)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ కొనుగోలు చార్ల సహకార స్టోర్సుకు ముఖ్యమంత్రి శ్రీ యస్. సంజీవరెడ్డి నిన్న ప్రారంభోత్సవం జరిపారు.

రాజధానిలో ఉండేస్టోర్సు కేంద్రంగా పనిచేస్తుంది. వచ్చే కొన్నేళ్ళలో రాష్ట్ర మంతటా జిల్లా కేంద్రాలలో మూడు తాలూకా కేంద్రాలలోనూ స్టోర్సు ఏర్పాటు చేస్తారు,

ఈ స్టోర్సు నిర్వహణకోసం వడ్డీ మినహాయింపుతో ఇరవై లక్షలరూపాయల రుణం మేనేజిమెంటు సహాయం. వ్యాపార డిపాజిట్లు. ఇంకా తదితర సౌకర్యాలు ప్రభుత్వం కలుగజేస్తుంది.

జాతిప్రతిష్ఠ రక్షణే కర్తవ్యమని గవర్నరు శ్రీనగేశ్ ఉద్బోధ

హైదరాబాదు జనవరి 27 (యు ఎన్. ఐ.)

జాతి ప్రతిష్ఠను కాపాడడమే దేశ ప్రజలందరి ప్రథమ కర్తవ్యమని గవర్నర్, జనరల్ శ్రీనగేశ్ నేడు రిపబ్లిక్ దినోత్సవ పెరేడు సందర్భంలో ప్రసంగిస్తూ అన్నారు.

దేశానికి సేవచేయాలని హృదయపూర్వకంగా వాంఛిస్తున్న స్త్రీలు, పురుషులు, పిల్లలే ఈనాడు దేశానికి నిజంగా కావలసిన వారని శ్రీనగేశ్ అన్నారు.

పెరేడును చూడటానికి వేలాది ప్రజలు సికింద్రాబాదు పెరేడు మైదానం చేరుకున్నారు.

ప్రతిభావంతమైన సేవ చేసిన పోలీసులు అధికారులకు రాష్ట్రపతి పతకాలను గవర్నరు బహూకరించారు.

తాడికొండ సారస్వత సంఘ వార్షికోత్సవం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

గుంటూరు. జనవరి 27

ఇక్కడికి సమీపానగల తాడికొండ గ్రామంలోని ప్రభుత్వబేసిక్ ట్రయినింగ్ స్కూలులో సారస్వతసంఘ వార్షికోత్సవం శ్రీ పి. ఆదినారాయణ (రీజనల్ డెప్యూటీ డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ ఇన్స్ట్రక్షన్) అధ్యక్షతన జరిగింది.

ఉదయంపూట పంచాయితీ సమితి అధ్యక్షులు విద్వాన్ శ్రీ గోగినేని కనకయ్య పతాకావిష్కరణ గావించారు. అనంతరం సూత్రయజ్ఞం జరిగింది.

సాయంకాలం జరిగినసభకు పరిచ్యాశాఖ రీజనల్ డెప్యూటీ డైరెక్టరు శ్రీ సి. ఆదినారాయణ అధ్యక్షత వహించారు జిల్లా విద్యాశాఖధికారి, కళాశాల శ్రీ పి. శంభాచారి విద్యదాని విశిష్టత అనేసంగతిమీద ఉపన్యసించారు ఇంకను ఇతరులుగూడ ప్రసంగించారు పాఠశాల వార్షిక నివేదికను ప్రధానోపాధ్యాయులు శ్రీ శ్రీనివాస అయ్యంగార్ చదివారు డా॥ శ్రీ మతి మెటిల్డా రాజ, ఆయా పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను పంచిపెట్టారు.

వైజ్ఞానిక ప్రదర్శనాలలో ఏకపాత్రాభినయం, బుర్రకథ (సైనా దురాక్రమణ) లలిత సంగీతం. శ్రీ కృష్ణరాయబారంలోని కొన్ని రంగాలు చక్కగా ఉన్నవి

వందన సమర్పణతో సారస్వతసంఘ సప్తమవార్షికోత్సవాలు సమాప్తమయినవి.

శ్రీకాకుళం జిల్లాలో రక్షణనిధికి రు 16 లక్షలు వసూలు

శ్రీకాకుళం, జనవరి 27 (పి. టి. ఐ.)

జాతీయ రక్షణ నిధికి శ్రీకాకుళం జిల్లా వరకు 16 లక్షల రూపాయలు ప్రోగుచేసింది

విశాఖపట్నం సేకరణను ఉద్ధృత పరచటానికి జనవరి 18 నుండి 24 వరకు ఈ జిల్లాలో ప్రత్యేక ప్రచారం తలపెట్టబడినది

నగరంలో రిపబ్లిక్ దినోత్సవాలు

హైదరాబాద్, జనవరి 27 (ఎ ఎన్. ఎస్)

కష్టార్జితమైన దేశ స్వాతంత్ర్యాన్ని పరిరక్షించుకోవడానికై కృతనిశ్చయమైన ఆంధ్రప్రదేశ్ ప్రజానీకం 14వ రిపబ్లిక్ దినోత్సవాన్ని అతివైభవంగా నిన్న జరుపుకొన్నారు.

సికింద్రాబాద్ పెరేడ్ మైదానంలో గవర్నర్ శ్రీ యస్. యం నగేష్ వందనాన్ని స్వీకరించడంతో రాష్ట్ర రాజధాని నగరంలో రిపబ్లిక్ దినోత్సవ వేడుకలు ప్రారంభమయాయి

నగరంలోని ముఖ్య ప్రదేశాలన్నిటి వద్ద జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. దేశ స్వాతంత్ర్య పరిరక్షణకై ఎట్టి త్యాగం చేయడానికైనా సంసిద్ధంగా ఉండాలని ప్రజలను నాయకులు ఉద్బోధించారు.

యువకులకు శిక్షణ ఇచ్చే నిమిత్తం ఏర్పాటయిన ఎన్. సి. సి. ఆదిగాగల రక్షణ దళాలలో చేరడం ద్వారా అత్యవసర పరిస్థితిని తట్టుకోవడానికి విద్యార్థులు యావన్మంది సంసిద్ధులై ఉండాలని పాఠశాలలు, కళాశాలల ప్రధాన అధ్యాపకులు ఉద్బోధించారు,

రాష్ట్రంలోని 20 జిల్లాల ముఖ్య పట్టణాలలోనూ కలెక్టరులు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు.

మహబూబ్ నగర్ లో జిల్లా కలెక్టరు గులామ్ దస్తగిరి ఖురేషీ పోలీస్ దళం సమర్పించిన వందనాన్ని స్వీకరించారు. జిల్లా పరిషత్ కార్యాలయంపై జాతీయ పతాకాన్ని చైర్మన్ ఆవిష్కరించారు.

జాతీయ రక్షణనిధికిగాను మహబూబ్ నగర్ జిల్లాలో రు 10 లక్షలు వసూలు కావాలనినిర్ణయించగా. రు. 10 20,000లు వసూలయింది. రు. 60 వేలు వసూలు చేయాలనే లక్ష్యాన్ని రేచర్ల అమంగల్ కొల్లాపల్లి పంచాయతీ సమితి బ్లాకులు సాధించాయి.

నగరంలో హ్యూమారి కేంద్రమైన సుల్తాన్ బజార్ వద్ద జాతీయపతాకాన్ని రాష్ట్ర పరిశ్రమల మంత్రి డాక్టర్ యం. యస్. లక్ష్మీనరసయ్య ఆవిష్కరించారు.

ఇసామియా బజారువద్ద నున్న సహకార సంస్థ ప్రొ లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యుడు శ్రీ పర్రం సత్యనారాయణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

ప్రదేశ్ కాంగ్రెస్ ప్రధాన కార్యాలయమైన గాంధీభవన్ వద్ద పి. సి. సి అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య జాతీయ పతాకావిష్కరణ జరిపారు

దేశ సమైక్యత పరిరక్షణకై ప్రజలు తమ జీవితాలను అంకితం చేసుకోవడానికి ప్రతిన గైకొనవలసిన పుణ్యదినం ఈ రోజేనని ఆయన అన్నారు.

చైనా దురాక్రమణను ప్రస్తావిస్తూ సంఘ వ్యతిరేక శక్తులనూ, బ్లాక్ మార్కెట్ దారులనూ రూపుమాపాలని ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు ఈ సమయంలో కొన్ని వదంతులు జరిపే దుష్ప్రచారాన్ని మొగ్గలోనే తుంచివేయాలని ఆయన అన్నారు.

నగర కార్పొరేషన్ వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తూ,సంఘటితంగా దేశ సేవ చేయాలని మేయరు కుముదినీ దేవి ఉద్బోధించారు

బూర్గుల్టి బజారులోని కాంగ్రెసు ఆఫీసువద్ద జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ అన్నం విశ్వనాథరావు జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు

సోమాజిగూడా వద్ద కమ్యూనిటి భవనానికి మంత్రి శ్రీ ఆలంపాటి వెంకట రామయ్య ప్రారంభోత్సవం జేశారు.

హిందీ ఆర్ట్స్ కాలేజీవద్ద జరిగిన రిపబ్లిక్ దినోత్సవంలో ప్రసంగిస్తూ, మాతృభూమి గౌరవ ప్రతిష్ఠలను కాపాడటంలో యావన్మందీ అత్యంత మెలకువతో వర్తించాలని శ్రీ బద్రి విశాల్ పిట్టి అన్నారు.

సింధ్ కాంగ్రెసు వర్కర్స్ సమితి తరపున ఫీల్ ఖాన్ వద్ద అతివైభవంగా ఈ ఉత్సవం జరిగింది.

రాజాబహదూర్ వెంకటరామారెడ్డి మహిళాకళాశాలవద్ద శ్రీమతి లాఘవమ్మ బ్రహ్మానందరెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

భారతదేశ చరిత్రలో ఇది అత్యంత క్లిష్టదశఅనీ, దేశస్వాతంత్ర్యాన్ని పరిరక్షించుకోవలసిన బాధ్యత మనపై ఉన్నదనీ ఆమె అన్నారు.

విద్యార్థినుల సంఘ అధ్యక్షురాలు కుమారి విశాల వందన సమర్పణ చేశారు.

గాంధీ మెమోరియల్ కబాడీ టోర్నమెంట్స్ ఆటకు వ్యవసాయ మంత్రి శ్రీ బలరామిరెడ్డి అధ్యక్షత వహించారు

కొత్త బోయిగూడలో శ్రీ వై మల్లేశ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా శ్రీ కె. రామసుబ్బయ్య మరోరీడింగ్ రూమ్‌కు ప్రారంభోత్సవం చేశారు.

హైదరాబాదు సెంట్రల్ కో-ఆపరేటివ్ యూనియన్ భవనంపై అధ్యక్షులు శ్రీ కొండా లక్ష్మణ్ జాతీయ పతాకావిష్కరణ జరిపారు.

భూలోకపురంలోని విశ్వ భారతి యువజన సంఘ కార్యాలయంలో భారత రిపబ్లిక్ దినోత్సవం వైభవంగా జరిగినది. శ్రీ ఆర్. ముత్యాలు పతాకాన్ని ఆవిష్కరించారు. శ్రీ సి సత్యయ్య వందన సమర్పణతో సభ ముగిసినది

రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా సినిమా కళాకారుల ప్రదర్శన

న్యూఢిల్లీ. జనవరి 27 (పి. టి. ఐ.)

జాతీయ రక్షణనిధి సహాయార్థం, పరిముఖ సినీతారలు, నేపథ్య గాయకులు, సంగీతదర్శకులు నేడిక్కడ నేషనల్ స్టేడియంలో మూడుగంటల పాటు సాంస్కృతిక ప్రదర్శనలను ఇచ్చారు.

రిపబ్లిక్ దినోత్సవ సందర్భంలో రక్షణ మంత్రిత్వశాఖ సాంస్కృతిక వ్యవహారాలశాఖ సంయుక్తంగా ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమానికి రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ ప్రధాని శ్రీ నెహ్రూ కేంద్ర మంత్రివర్గ సభ్యులు పార్లమెంటు సభ్యులు హాజరైనారు.

ప్రసిద్ధిచెందిన సినీమా నటులు రిపబ్లిక్ దినోత్సవ సందర్భంలో ప్రత్యేకంగా రచించిన గేయాలను గానం చేశారు.

ఈసందర్భంలో ప్రచురించిన ప్రత్యేక సంచికకు ప్రధాని శ్రీ నెహ్రూ ఒక సందేశాన్ని సంపుటాలఅగ్రస్థానాలలో ఉన్న మన సైనికులకు విషాదాన్ని కల్గించేటందుకు ప్రముఖ సినీనటులలో కొందరు అక్కడికి వెళ్లగలరని ఆశిస్తున్నామని అన్నారు.

యుద్ధరంగంలో ఉన్న మన సైనికులు అత్యంత క్లిష్ట పరిస్థితులలో నివసిస్తున్నారన్న విషయాన్ని మనంగుర్తించాలని వారి మనస్సులకు ఆనందాన్ని కల్గించే పనైనా అదివాస్తవాయకమైనదేనని అన్నారు

పౌ సంస్కరణలకు మెహరాన్ నగరప్రజల ఆమోదం

ఇరాన్ జనవాక్య సేకరణ తొలిఫలితాల వెల్లడి

మెహరాన్ జనవరి 27 (రాయిటర్)

భూసంస్కరణలు తదితర అంశాలతో కూడుకొన్న పౌ కార్యక్రమానికి మెహరాన్ నగరంలోని ప్రజలు తమ ఆమోదాన్నినిన్నటిరోజున జరిగిన జనవాక్య సేకరణలో వ్యక్తపరిచారు

పౌ కార్యక్రమానికి మెహరాన్ నగరప్రజలలో 5 21,074 మంది అనుకూలంగాను 534 మంది ప్రతికూలంగాను ఓటుచేశారు.

ఢిల్లీలో జర్మనీ సంస్థ టెలివిజన్ స్టూడియో ప్రారంభోత్సవం

న్యూఢిల్లీ. జనవరి 27 (పి. టి. ఐ.)

ఉత్తర జర్మనీ రేడియో టెలివిజన్ సంస్థ తరపున జర్మనీ బ్రాడ్‌కాస్టర్స్ అసోసియేషన్ వారు నేడు ఇక్కడ ఒక టెలివిజను స్టూడియోను ప్రారంభోత్సవం చేసారు.

ఈ సందర్భంలో భారత దేశంలోని జర్మనీ రాయబారి జి యఫ్. డక్ విట్టు ప్రసంగిస్తూ భారత దేశపు రాజకీయఆర్థిక సాంస్కృతిక పరిణామాలపట్ల జర్మన్ ప్రజలు అత్యంత ఉత్సుకతను చూపెడుతున్నారని ఇప్పుడు టెలివిజన్‌వల్ల వారికి భారత ప్రజల జీవన విధానాలను గురించి తెలుసుకోడానికి మునుపటికన్నా ఎక్కువ అవకాశం కల్గిందని అన్నారు.

భారత ప్రజల సమస్యలను గురించి జర్మనీ ప్రజలకు అర్థం అయ్యేటట్లుగా వివరించటంలో ఈ స్టూడియో తనవంతు బాధ్యతను నెరవేర్చగలదని ఆశిస్తున్నామని అన్నారు.

ఈ స్టూడియోను ఏర్పాటు చేయడంలో అన్నివిధాలా కావలసినసౌకర్యాలను ఏర్పాటు చేసినందుకు భారత ప్రభుత్వాన్ని ఆయన అభినందించారు.

ఈ ప్రారంభోత్సవానికి, శ్రీమతులు ఇందిరాగాంధి రాజకుమారి అమృత్ కౌరు కేంద్ర సమాచార రేడియో మంత్రి డాక్టరు బి. గోపాల రెడ్డి హాజరైనారు.

ఆంధ్ర ప్రాంతంలో నిర్బంధంగా మద్యనిషేధం అమలు

ముఖ్యమంత్రి వెల్లడి

హైదరాబాదు జనవరి 27

ఆంధ్ర ప్రాంతంలో మద్య నిషేధం నిర్బంధంగా అమలు జరుపబడుతుందనే అభిప్రాయం భావిలో తెలంగాణా ప్రాంతానికి విస్తరింప బడదని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి నేడిక్కడ వెల్లడించారు.

రాజేంద్రనగర్ వ్యవసాయ విశ్వవిద్యాలయ స్థాపన బిల్లు

శాసనంగా రూపొందించే కార్యక్రమాన్ని కొనసాగించాలని రాష్ట్రమంత్రివర్గ నిర్ణయం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు జనవరి 27

రాజేంద్రనగర్ వద్ద వ్యవసాయ విశ్వవిద్యాలయం స్థాపనకు వీలుగా బిల్లును శాసనం చేయటానికి రాష్ట్ర మంత్రివర్గం నేడు నిర్ణయించింది.

రాష్ట్రపతిత్వం ఈ వరకే ఈ బిల్లును రూపొందించింది అది ప్రస్తుతం సెలక్టుకమిటీముందు ఉన్నది.

ఈ విశ్వవిద్యాలయం స్థాపనను పరిస్తుత అత్యవసర పరిస్థితిలో కొనసాగించరాదని రాష్ట్రపతి శాఖానికి కేంద్రం సలహా ఇచ్చింది.

వచ్చే సమావేశంలో సెలక్టుకమిటి రిపోర్టును అసెంబ్లీ పరిశీలిస్తుందని అధికార ప్రతినిధి విలేకరులకు చెప్పారు.

వచ్చే నెల 19వ తేదీన అసెంబ్లీ బడ్జెట్ సమావేశ ప్రారంభం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 27

శాసనసభ బడ్జెట్ సమావేశం ఫిబ్రవరి 19వ తేదీ సాయంత్రం 3 గంటలకు ప్రారంభమవుతుంది ఫిబ్రవరి 20వ తేదీన బడ్జెట్ సమర్పించబడిన తర్వాత, సభ్యులు బడ్జెట్‌ను పరిశీలించేందుకు వీలుగా సమారు ఆరు రోజులపాటు సభ వాయిదా పడుతుంది. బడ్జెట్ ప్రతిపాదనలపై ఆరు రోజుల సాధారణ చర్చ జరుగుతుంది. మార్చి అంతంలోగానీ, ఏప్రిల్ మొదటి వారంలోగానీ, సభ వాయిదా పడనున్నది.

పరిశ్రమలలో అవిశ గింజలు, కుసుమనూనెల ఉపయోగం

హైదరాబాదు, పరిశోధనా సంస్థలో ప్రయోగాలు

బొంబాయి, జనవరి 26 (పి. టి. ఐ.)

అవిశ గింజలు కుసుమ నూనెలను పరిశ్రమలలో యితోధికంగా ఉపయోగించడానికి వీలు కలిగించే విధంగా హైదరాబాద్ ప్రాంతీయ పరిశోధనా సంస్థకు చెందిన శాస్త్రజ్ఞులు త్వరలో పరిశీలన ప్రారంభిస్తారు.

హైదరాబాద్ పరిశోధనా సంస్థకు అమెరికా వ్యవసాయశాఖఅయిదేళ్ళపైయిస్తున్న 1 14 940రూపాయలగ్రాంటు క్రింద యీ పరిశోధనను నిర్వహిస్తారు.

అవిశ గింజలు, కుసుమ నూనెల కొత్త ఉపయోగాల గురించి శాస్త్రజ్ఞులు కనిపెడతారు.

వార్నిషులు. పెయింట్లు రంగుల ఉత్పత్తిలో అవిశనూనెను ఉపయోగిస్తారు. భారత దేశంలోని కొన్ని ప్రాంతాలలో కుసుమ నూనెను వంటకు వాడుతారు. వార్నిషు రంగు శాశ్వతంగా ఉండడానికి యిప్పుడు యీ నూనెను ఉపయోగిస్తున్నారుకూడా.

ధన్యవాదాలు— నేను కూడా 'సిజర్సు' మాత్రమే కాలుస్తాను

ఈ యిద్దరేకాదు — ఏభై సంవత్సరములకు పైగా పల్లె పల్లెలోనూ వాడ వాడలోనూ దేశమంతటా అనేక తరాలు వేలాది ప్రజలు 'సిజర్సు' సిగరెట్టును కొల్చి కొనియాడుచున్నారు. దినదినాభివృద్ధి చెందుచున్న దాని వాడకమే 'సిజర్సు' యొక్క విలువకు తార్కాణము. 'సిజర్సు' నాణ్యమైన సిగరెట్టు —దాని రుచి మరచి పోరానిది— దాని సువాసన అద్భుతము. చలికాలమైనా, వేసవి కాలమైనా, వర్షాకాలమైనా వరే 'సిజర్సు' ఎల్లవేళలయందును సంతృప్తి పరచును.

SCISSORS CUT PLUG SPECIAL ARMY QUALITY WOODHOUSE WILLS BRISTOL & LONDON MADE IN INDIA

JWTS 227DR

'అనాసిన్'

నొప్పి నివారణకు చాలా మంచిది

ఎందుకనగా అది నాలుగు విధాల చర్యజరుపును

నొప్పిని పోగొట్టును. జ్వరమును తగ్గించును నరములను శమనపరచును శిరసమును తొలిగించును

మందులలో గూడియున్న అనాసిన్ అధిక బొధర శక్తిని సమకూడుస్తుంది మరియు అది అన్ని విధములైన నొప్పులకు చాలా మంచిది... తల నొప్పులు, జలుబులు, పన్ను నొప్పి, వొళ్లు నొప్పులు. అనాసిన్ జ్వరమును తగ్గించుతుంది కూడా, నరముల పోట్లను శమన పరచి, శిరసమును పోగొట్టుతుంది. జ్ఞాపకముంచు కోండి, రెండు బిళ్లలు అనాసిన్ అత్యుత్తమ నొప్పి నివారిణి.



2 బిళ్లలు ధర 13 న.పై. మాత్రమే

Registered User... MANNERS & CO. LTD.

తృతీయ ప్రణాళికలో దేశమంతటా క్షయ ఆస్పత్రుల ఏర్పాటు

డాక్టరు సుశీలానయ్యర్ వివరణ

న్యూఢిల్లీ, జనవరి 27 (పి.టి.ఐ)

మూడవ పంచవర్ష ప్రణాళికా కాలంలో దేశమంతటా సమస్త పరికరాలతో కూడిన క్షయ ఆసుపత్రులను నెలకొల్పాలని ప్రభుత్వం సంకల్పించిందని కేంద్ర ఆరోగ్య మంత్రిణి డాక్టర్ సుశీలానయ్యర్ అన్నారు.

ఢిల్లీ రాష్ట్ర క్షయవ్యాధి నిర్మూలని ఉద్యమ కార్యకర్తల బృంద సమావేశానికి ఆమె నేడు ప్రారంభోత్సవంచేస్తూ, నాల్గవ పంచవర్ష ప్రణాళికా కాలంలో దేశంలో క్షయవ్యాధిని నిర్మూలించేందుకై సర్వతోముఖ యత్నాన్ని అరంభించే స్థితిలోఉండగలమనిఆమెఅన్నారు. ఈ పీడను పూర్తిగానిర్మూలించడానికి25 సంవత్సరాలైనా పట్టవచ్చు. దాన ప్పటికీ దీనిని పూర్తిగా నిర్మూలించడానికే కృతనిశ్చయులమైనాము అని ఆమె అన్నారు

ఈ సమావేశంలో దాదాపు రెండు వందల మంది సాంఘిక సేవా కార్యకర్తలు కేంద్ర సంస్థసభ్యులు క్షయవ్యాధి పీడితుల సంక్షేమసంస్థ సభ్యులు పాల్గొన్నారు.

మలేరియా వ్యాధిని నిర్మూలించిన విధంగానే కుష్టు క్షయ. యింకాఇతర వ్యాధులను కూడా నిర్మూలించాలని ప్రభుత్వం నిర్ణయించిందని దాడి కారణంగా. ఈ కార్యక్రమ నిర్వహణలో ఎట్టి ఆటంకం ఉండబోదని డాక్టరు సుశీలా నయ్యర్ అన్నారు.

దేశంలోని 50 లక్షల మంది క్షయ రోగులు బాగోగులను చూడడానికి కేంద్రీకృతమైన ఒక సంస్థకు సాధ్యం కాదని, విధి నిర్వహణ బాధ్యత వికేంద్రీకరణ జరుగాలని ఇయా ప్రాంతాలలో స్థానికంగా ఉన్న చిన్న కమిటీలు ఈ బాధ్యతలను నిర్వర్తించాలని ఆమె అన్నారు.

ఈ కమిటీలకు అవసరమయినంత వరకూ ప్రభుత్వం అన్ని విధాలా తోడ్పడడానికి సిద్ధంగా ఉన్నదని అన్నారు.

క్షయ రోగులకు సాధ్యమైనంతవరకు ఇండ్లలోనే చికిత్స చేయడం చాలా అవసరమని పేర్కొంటూ. ఈ విధంగా మద్రాసు, బెంగుళూరులలో చికిత్స పొందిన వందమంది రోగులలోను 91 మందికి బాగా నయమైయిందని అన్నారు.

క్షయ వ్యాధి సోకకుండా ఏలా కాపాడుకోవాలిఅన్న విషయాన్నిగురించిన విద్యాబోధన, ప్రచారం చాలా అవసరమని శ్రీమతి సుశీలా నయ్యర్ అన్నారు.

అనంతరం ఈ అసోసియేషన్ అధ్యక్షుడు రాధారమణ్ ప్రసంగిస్తూ నాటికి క్షయవ్యాధి పుష్కలంగా వ్యాపిస్తున్నదని ఈ వ్యాధి నిరోధానికి అధికారులు అనధికారులు చాలడం లేదని అదనంగా మరికొన్ని ఆస్పత్రులను కాని టోరియంలు నికిత్సా కేంద్రాలను ఏర్పాటు చేయడం చాలా అవసరమని అన్నారు.

పశ్చిమ జావాలో వరదల బీభత్సం

లక్షమందికి నిరాశ్రయం

జకార్తా జనవరి 25 (పి పి)

ఇక్కడ వర్షిన మాన్సూన్ వరదల వల్ల సుమారు లక్షమంది ప్రజలు తమ ఇళ్ళనువదలి వెళ్ళిపోవలసి వచ్చింది వేలాది యకరాల పంటపొలాలు జలమయమైనాయి

పశ్చిమ జావాలో మాన్సూన్ తుఫాను కారణంగా సంభవించిన వర్షపులు మరణించినట్లు ఇండోనీషియా లోని అత్యధిక జనాభాగల ప్రాంతంలో ఎడతెరిపి లేకుండా మూడు వారాలపాటు వర్షం కురిసిందని ప్రభుత్వ వార్తాసంస్థ "అంతారా" తెలిపింది

ప్రపంచ రాజకీయ సంబంధాలమెరుగుదల

జఫ్రుల్లాఖాన్ అభిప్రాయం

కైరో, జనవరి 25 (రాయిటర్)

అరుమాసాల క్రితంకంటే ఈబాడు ప్రపంచ రాజకీయ సంబంధాలు మెరుగుగా ఉన్నాయని. ఇది భవిష్యత్తుకు శుభసూచకం కావచ్చునని సమితి అధ్యక్షుడు జఫ్రుల్లాఖాన్ ఇక్కడ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ అన్నారు.

మాటలు ఆచరణరూపం దాల్చినట్లయితే ప్రాక్పశ్చిమాల మధ్య విశ్వాసం పెంపొందగలదని కాంగోలో నవ్యమైన పరిస్థితులు ఏర్పడే రోజులు దగ్గరపడ్డాయని ఆయన అన్నారు.

సమితి శాశ్వత సైనికవ్యవస్థగురించి ప్రశ్నించగా దాని ప్రయోజకత్వం గురించి అనేక పార్టులు అభిప్రాయాలు ప్రకటింపబడినప్పటికీ అది ఎంతవరకు ఆచరణ సాధ్యమయ్యేది కాలమే చెప్పగలే నన్నారాయన.

అనంతపూర్‌లో సాంఘిక సంక్షేమశాఖ డైరెక్టర్ పర్యటన

అనంతపూర్, జనవరి 25

సాంఘిక సంక్షేమశాఖ డైరెక్టర్ శ్రీ యం. వి. రాజారావు గత మంగళవారంనాడు ఉరవకొండలో హరిజనులకై నిర్మించిన 40 గృహాలకు ప్రారంభోత్సవం జరిపారు.

శ్రీ రాజారావు ఆరోజు మధ్యాహ్నం అనంతపూర్‌లో హరిజన కాలుంబోస్టల్ పండర్శించిన పండర్శంలో. రక్షణ నిధికిగాను హాస్టల్ కాలుంబో 101 రూపాయలను అయనకు బహూకరించారు.

తమకు యిస్తున్న 20 రూపాయల గ్రాంటును 80 రూపాయలకు పెంచవలసిందిగా కారు విజ్ఞప్తి చేశారు వారి అభ్యర్థనను పరిశీలించ గలనని డైరెక్టర్ హామీ యిచ్చారు.

వినియోగదారుల కో ఆపరేటివ్ స్టోర్సు ప్రారంభోత్సవం

హైదరాబాద్ జనవరి 27 (పి. టి ఐ)

జీవితావసర వస్తువులధరల పెరుగుదలవల్ల ఉత్పన్నమైన విషమఫలితాలకు నిర్ణీత ఆదాయం వచ్చే ప్రజలేబహుళా అందరికంటే ఎక్కువగాగురి అయ్యారని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ యన్. సంజీవ రెడ్డి నిన్న ఇక్కడ అన్నారు.

ప్రభుత్వోద్యోగుల వినియోగదారుల కో ఆపరేటివ్ స్టోర్సుకు నిన్న ఇక్కడ ప్రారంభోత్సవం చేస్తూ ఆయన పై విధంగా అన్నారు

రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల సంఘం ఉద్యోగుల సంఘాలూ వీటిని నిర్వహిస్తాయి ఈ విధంగా వినియోగదారుల సహకార సంఘాలను ఏర్పాటు చేయడం ఇదే ప్రథమం.

రిపబ్లిక్ దినోత్సవ సందర్భంలోనే ప్రారంభోత్సవం జరుపుకోవటం ఈ స్టోర్సు సంస్థ అభివృద్ధికి శుభసూచకం కాగలదనే ఆశా భావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

ప్రభుత్వోద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన వినియోగదారుల సహకార సంఘాల పథకం క్రింద రాష్ట్రంలోని అన్ని జిల్లాల ముఖ్య పట్టణాలలోనూ, విజయవాడలోనూ ఈ స్టోర్సులను నిన్న ప్రారంభోత్సవం జరిగింది మూడున్నర లక్షల మంది పైగాగల రాష్ట్ర ప్రభుత్వోద్యోగులందరకూ ఈ సౌకర్యాన్ని కలిగించదానికై శాఖాపరమైన ముఖ్య పట్టణాలకూ. ఇతర చోట్లకూ. ఈ పథకాన్ని విస్తరిస్తారు.

ఈప్రారంభోత్సవానికి రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి అధ్యక్షత వహించారు.

మధ్య మధ్యలో సంభవించే జీవితావసర వస్తువుల ధరల పెరుగుదల సమస్యను పరిష్కరించాలని ఎంతోకాలంగా అనుకొన్నట్టు ఆయన అన్నారు ప్రభుత్వోద్యోగుల వంటి నిర్ణీత ఆదాయం వర్గివారే ధరల పెరుగుదల వల్ల ఎక్కువగా నష్టపోయినందులకు గురి అయ్యారని ఆయన అన్నారు.

ప్రభుత్వోద్యోగుల వేతనాలు పెంచినప్పటికీ వెంటనే వస్తువుల ధరలను కూడా వర్తకులు పెంచినందు వల్ల వారికి లాభం ఏమీ లేకపోయినదని ఆయన అన్నారు. వేతనాల హెచ్చింపు వల్ల రాష్ట్ర నిల్వలు విపరీతంగా పడిపోవడం మాత్రమే జరిగినదని ఆయన అన్నారు

ఉద్యోగికి రు. 5లు వంతున కొద్దిగా జీతం పెంచితే సంవత్సరానికి రు180 లక్షలు వర్తిత్వానికి వ్యయమవుతుందని ఆయన అన్నారు.

అందువల్ల వినియోగదారుల సహకార సంఘాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించినదని ఆయన అన్నారు. ఆరంభంలో ప్రయోగాత్మకంగా రాష్ట్ర రాజధానిలోనూ జిల్లా ముఖ్యపట్టణాలలోను, విజయవాడలోనూ స్టోర్సును ఏర్పాటు చేయాలని నిర్ణయించడం జరిగిందని ఆయన అన్నారు

ఏ రాష్ట్ర ప్రభుత్వమైనా ఇటువంటి కార్యక్రమాన్ని ప్రారంభించడం ఇదే మొత్తమనీ ఈ పథక విజయాన్ని ఇతర ఇతర రాష్ట్రాలు శ్రద్ధగా గమనిస్తాయనీ ఆయన అన్నారు.

ఈ విధానాన్ని విజయవంతం చేయడానికి ఆయావంతస్థల యాజమాన్యవర్గం తీవ్రంగా కృషిచేయాలని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమం విజయవంతం కాగలదని రాష్ట్ర హాన్ గజిటెడ్ ఉద్యోగులసంఘ ప్రతినిధి శ్రీ ఎ. శ్రీరాములు తమ ఆశాభావాన్ని వ్యక్తంచేశారు.

పశ్చిమ న్యూగినీలో సమితి పరిపాలన

త్వరలో విరమింపజేయడానికి ఇండోనీషియా అభ్యర్థన

ప్రోసివేత

న్యూయార్క్ జనవరి 25 (రాయిటర్)

పశ్చిమ న్యూగినీలో ఐక్యరాజ్య సమితి ఉనికివ్యవధిని తగ్గించాలని ఇండోనీషియా చేస్తున్న ప్రయత్నాలను సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ ప్రోసివేశారు.

స్థానికంగా నివసిస్తున్న పాపువన్ జాతీయులు ఆ ప్రాంతాన్ని అభివృద్ధి పరచాలని చేస్తున్న అభ్యర్థనను అంగీకరించడానికి సమితి అవసర చర్యలు తీసుకొన వచ్చునని ఆయన తమ ప్రకటనలో మాటాడారు సమితి ప్రధాన పరిపాలనాధికారి శ్రీ సి. వి. నరసింహన్ ఫిబ్రవరి 6న పంపదించుల కోసం జకార్తాకు వెళ్ళగలరని ఆతరవాత ఆయన డాక్టర్ జలాల్ అబ్దుల్ సమితి అడ్మిని స్ట్రేటర్‌తో సమాలోచనలు సాగించడానికి హాలెండియాకు వెళ్ళగలరని ఉథాంట్ ప్రకటించారు.

జాతీయ బొగ్గుఅభివృద్ధి: కార్పొరేషను లాభాలు

కార్మికులకుయితోధిక సౌకర్యాలు

న్యూఢిల్లీ, జనవరి 27

జాతీయ బొగ్గు అభివృద్ధి కార్పొరేషను 1961-62లో 11.89 లక్షల రూపాయల నికరలాభం గడించినదని పార్లమెంటుకు సమర్పించిన ఆరవ వార్షిక నివేదికలో తెలియ చేయబడింది ఆ కార్పొరేషను శాఖాపరమైన బొగ్గుగనులలో ఈ ఏడు 60 50 193 మెట్రిక్ టన్నుల బొగ్గు ఉత్పత్తి అయింది తృతీయ పంచవర్షప్రణాళికాకాలంలో 30.99 మిలియను టన్నుల బొగ్గు ఉత్పత్తి కావాలని నిర్ణయించారు. సమీక్షా సంవత్సరంలో 29 62 మిలియను మెట్రికు టన్నుల బొగ్గుఉత్పత్తి చేయగల ప్రాజెక్టులు రేపట్టబడ్డాయి.

బొగ్గుగని కార్మికులకు నివాస గృహాలు. అస్పత్రులూ మంచినీటి సరఫరా కొరకార్యాలు ఈ కార్పొరేషను కల్పిస్తున్నది. ప్రతి 1020 మంది కార్మికులకూ ఒక వైద్యుడున్నారు. దేశంలో సగటున ప్రతి 5 వేల మంది ప్రజలకూ ఒక వైద్యుడున్నాడు

కొలంబో ప్రతిపాదనలకు ఇండియా సుముఖత

న్యూఢిల్లీ, జనవరి 24

ఎన్నాళ్లుగానో ఎదురుచూసిన కొలంబో ప్రతిపాదనలు చివరకు వెల్లడి అయినయ్ వీటి బాగోగులను పరిశీలించేప్పుడు ఒక్క సంగతి మాత్రం దృష్టిలో వుంచుకోవాలి. భారత-చైనా దేశాలమధ్య ఏర్పడిన వివాదాన్ని పరిష్కారం చేయడానికిగాను ప్రత్యక్షంగా ఉపయోగపడాలని రూపొందించినవి కావు ఈ ప్రతిపాదనలు. వాటి ప్రయోజనం ఈ దృష్ట్యాశాలా పరిమితమే అని చెప్పవలసి ఉంటుంది యథార్థరీత్యా ఇప్పుడు ఏర్పడిఉన్న యుద్ధవిరమణను ఉభయపక్షాలకూ సమ్మతమయ్యే షరతులకు అనుగుణంగా ఆమోదయోగ్యమయిన అంగీకారంగామార్చి తద్వారా చైనా నిరుడు భగ్నంచేసి వదిలిన చర్చలను తిరిగి కొనసాగించడానికి మార్గం కల్పించడమే ఈ ప్రతిపాదనల ప్రధాన కర్తవ్యం ఇదికూడా అవసరమేఅయింది నిజానికి ఎందుచేతనంటే చైనా ప్రస్తుతానికిమనపై దాడిజరపడం మానేసింది యుద్ధాన్ని విరమించుకుంది-అంతా తన షరతుల ప్రకారమే మనం ఈషరతులకు అంగీకరించడమూ అంటే ఇటీవలి దురాక్రమణ మూలంగా కలిగించిన మన భూభాగాన్ని వారు భుక్తం చేసుకుని ఉండనివ్వడమే అవుతుంది. కనుక, భారత దేశం ఈ షరతులను వెంటనే నిరాకరించింది. సంప్రతింపులంటూ మళ్ళీ మొదలవడానికి ముందు వారు ఈ భూభాగాన్ని వదులుకోవాల్సి ఉంటుంది. అని మనం నిష్కర్ష చేశాము అంటేత ఇప్పుడు ముఖ్యమయిన ప్రశ్న అల్లా ఏమిటంటే - ఈ విషయంలో కొలంబో ప్రతిపాదనలు మన కోర్కెలను తీర్చేవిగా ఉంటాయా ప్రస్తుత మేర్పడిన యుద్ధవిరమణ స్థిరపడేందుకు హేతువు అవుతాయా అని ఇందుకుగల సమాధానం కూడా స్పష్టమే

ఆ ప్రతిపాదనలు చాలావరకు మన కోర్కెలకు దగ్గరలోనే ఉన్నాయి ఇవేగనక అమలుజరిగే పక్షంలో ఉభయపక్షాలకీ కొదగాల అవధానమయిన ఏవో కొన్ని ప్రదేశాలు మినహాయిస్తే చైనావారు సెప్టెంబర్ వేదన తేదికి ఉన్న చోట్లకి వెళ్లిపోవాలి అంటే. భారతదేశం కోరుతున్న ప్రకారం చైనావారి దురాక్రమణ తొలిగిపోయినట్టే అవుతుంది. చైనావారు, స్వాధీనపరచే ప్రాంతాన్ని అంటే ఇరవై కిలోమీటర్ల మేరగల భూభాగాన్ని "నిస్సైనిక మండలం"గా పరిగణించాలని ఈ ప్రతిపాదనలలోఉంది. ఇటీవల దురాక్రమణ జరగడానికి ముందున్న పరిస్థితి తిరిగి ఏర్పడేట్లు చేయడానికి కనీసం లడఖ్‌లోనయినా -ఇది కన్నంగా ఉన్నమాట నిజమే. అయితే దీనికి మనం ఎంత ప్రాధాన్యం చూపాలి అన్నది. కొంత తర్కించదగిన విషయమే. ఈ ప్రతిపాదనను ఆమోదించినట్లయితే మన బలాలు ముందుకు సాగిలోగడ వారు ఉంటూండిన చోట్లకు వెళ్లి తిరిగి ఆశ్రమించుకుపేందుకు నీలుం డదు. ఆ మాట నిజమే. కాని ఒకటి ఈ ప్రతిపాదనలో మాచించిన ప్రకారం "నిస్సైనిక మండలం" అంటూ ఏర్పడటం మూలంగా వాస్తవంగా మనకు కొన్ని ప్రయోజనాలు ఉండవచ్చుకూడా. ఒకప్పుడు అనుకున్నట్టుగానే ఈకొలంబో పథకం అనేది ఒక విధంగా, రాజీ పథకమే అందులో మనకి వచ్చిన అంశాలు కొన్ని ఉంటే చైనావారికికూడా అంతకంటె ఎక్కువ కాకపోయినా మనకున్నన్ని అంశాలయినా అసంతృప్తి కలిగించేవి ఉంటాయి.

వారి ప్రధానమయిన కోర్కెలలో దేనినీ ఈ కొలంబో పథకంలో మన్నించలేదు ఉదాహరణకి లడఖ్‌లో మనం ఇప్పుడున్నచోట్ల నించి ఇంకా వెనక్కి తగ్గాలన్నారు. మక్‌మోహన్ రేఖ వైపు మనం ముందుకు జరగకూడదని కూడాఅన్నారు అంతేకాదు "నిస్సైనిక మండలం"లో పౌరగస్తీ కేంద్రాలను ఏర్పాటు చేసుకునే హక్కు వారికి ఉండాలంటూన్న హక్కులు మనకు వదిలిరావన్నారు. వీటిలో దేనికీ కొలంబో పథకంలో మద్దతులభించలేదు నిజానికి ఈ పథకంలో పేర్కొన్న అంశాలు చైనావారి వాదానికి పూర్తిగా భిన్నంగా ఉన్నాయనికూడా చెప్పవచ్చు యుద్ధవిరమణకు సంబంధించిన మాత్రాలను భారతదేశమనీ చైనా అని వ్యత్యాసంచూపకుండాపరిహరిద్దులే అన్ని భాగాలకూ సమానంగా వర్తించేయాలన్నది, చైనావారి అతి ప్రధానమయిన కోరిక. అందుచే గనక నమ్మదించే పక్షంలో అప్పుడు ఈ విషయాల్లో చైనా భారత దేశాలు రెంటినీ సమాన దృష్టిలోచూసినట్లయ్యేది. అనలుమనపై దురాక్రమణ జరిగిందన్న సంగతే మరుగున పడిపోయేది బహుశా ఇలా జరగాలనే చైనావారి ఉద్దేశం అయిఉండవచ్చు కాని కొలంబో ప్రతిపాదనలు మాత్రం ఇలాంటి మోసానికి గురికాలేదు. కాకపోగా ఆ పథకంలో పరిహరిద్దులలో పేర్కొన్న భాగాలను విభిన్న దృష్టిలో పరిశీలించారు. భారత చైనా దేశాలు పాటించడానికై విభిన్నమాత్రాలను పేర్కొన్నారు. భారత దేశంపై చైనా దురాక్రమణ జరిపిందా లేదా అన్న విషయమై స్పష్టంగా ఎటూ చెప్పలేదు ఈ కొలంబో పథకంలో కాని ఒక సంగతి మాత్రం స్పష్టంచేశారు. ఈ వ్యవహారం శాంతియుతంగా పరిష్కారమవడానికి ముందు చర్యలు తీసుకోవలసింది చైనా యేనాడు ముందు సెప్టెంబర్ లో భారీఎత్తున దాడి జరపడానికి పూర్వము న్న చోట్లకి పోవాలి అన్నారు. భారతదేశం కోరుతున్నది కూడా ఇదే అంటే ఈ ప్రధానమయిన విషయంలో మనకీ కొలంబో రాజ్యాలకీ అభిప్రాయభేదాలు ఏవీ లేవనే చెప్పవచ్చు.

(ఆకాశవాణి హైదరాబాదుకేంద్రం వార్తావిభాగం సౌజన్యంతో)

పౌరుగు దేశాలతో చైనా సరిహద్దు వివాదాలు

పెకింగ్ ఎత్తుగడలపై లెబనాన్ పత్రిక వ్యాఖ్య

న్యూఢిల్లీ, జనవరి 25

తన "సరిహద్దు లక్ష్యాలను" సాధించేయత్నంలో చైనా "సంప్రదింపులకూ బలప్రయోగానికి దిగుతోందనీ ఒక్కొక్కప్పుడు ఈ రెండు పద్ధతులనూ అనుసరిస్తోందనీ." భారత-చైనా వివాదం పంథర్షణమగురించి లెబనాన్ పత్రిక "ఆర్-అన్వర్" వ్యాఖ్యానించింది.

ఆ పత్రికా యింకా యిలా వ్రాసింది.

టిబెట్ విషయంలో దాడికి ఒడిగట్టింది బర్మా విషయంలో సరిహద్దు నిర్ణీతాలు "శాంతియుతంగానూ. స్నేహపూర్వకంగానూ పరిష్కృతమయ్యాయి కాని, బర్మా కొన్ని ముఖ్యమైన కీలక స్థానాలను వదలుకోవలసి వచ్చింది.

ఇక భారతదేశంపై చైనా బలప్రయోగం చేసింది భారత ఉపఖండంపై గత అక్టోబర్ లో దాడి జరిపింది. తరువాత యుద్ధ విరమణ ప్రకటించింది

ఈ లోగా మంగోలియా, పాకిస్తానులతో సరిహద్దు వివాదాలపై ఒప్పందం చేసుకుంటున్నట్లు చైనా ప్రకటించింది సోవియెట్ యూనియన్‌కూ, చైనాకూ మధ్య సరిహద్దు వివాదాలు యింకా ఉన్నాయి

ఇప్పుడు నికిటా క్రుశ్చేవ్ కూ. మావిత్సేటుంగ్ కూ మధ్య జరుగుతున్న సైద్ధాంతిక సంఘర్షణ ఆ రెండు కమ్యూనిస్టు దేశాల మధ్య సరిహద్దు సమస్యలను రెచ్చెత్తించదోలని ఎవరు చెప్పగలరు ?

ఇండియాపట్ల కాంబోడియా సానుభూతి

ఇండియాకు వచ్చిన ప్రిన్స్ నరోదమ్ ప్రకటన

న్యూఢిల్లీ జనవరి 25

ఇండియాపట్ల ఆదరణకాంబోడియా పూర్తిసానుభూతినీకలిగిఉన్నదని కాంబోడియా అధినేత ప్రిన్స్ నరోదమ్ సిహనౌక్ నేడు ఇక్కడ అన్నారు. భారతదేశ జాతీయ జీవితంలో ఇటీవల కొన్ని ఒడుదుడుకులు సంభవించినందుకు ఆయన సానుభూతి తెలిపారు.

పక్షం దినాలపాటు భారత దేశంలో పర్యటించడానికై నేడు ఇక్కడికి వచ్చిన సందర్భంలో మాట్లాడుతూ, ప్రిన్స్ సిహనౌక్ పై విధంగా అన్నారు.

రాంమోహన్ రాయ్ ఆదర్శాలను సాధించాలి

రాష్ట్రపతి ఉద్బోధ

న్యూఢిల్లీ. జనవరి 25 (పి. టి. ఐ.)

రాజా రాంమోహన్ రాయ్ ప్రవచించిన సాంఘిక సమానత్వం, మానవజాతి సమైక్యత ఆదర్శాలను ఆచరణ రీత్యా సాధించడానికి భారతదేశం పూనుకోవాలని రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ ఇక్కడ రాంమోహన్ రాయ్ మెమోరియల్ హాలుకు ప్రారంభోత్సవం జరుపుతూ అన్నారు.

మహిళలు లేక సమాజంలోని మరే వర్గమైనా సంఘంలో హీనంగా చూడబడుతున్నంతవరకు అసమానాలున్నాగానే రాంమోహన్ రాయ్ వందేశమనిరాష్ట్రపతి అన్నారు.

అంగోలాలో కటాంగా కిరాయిసైనికుల నిర్బంధం

ఐక్యరాజ్యసమితి జనవరి25 (రాయిటర్)

కటాంగానుండి పారిపోయి అంగోలాలోకి ప్రవేశించిన కిరాయి సైనికులను పోర్చుగీసు అధికారులు నిరస్త్రీకరణచేసి నిర్బంధించినట్టు ఇక్కడ ఒక ప్రభుత్వ ప్రకటనద్వారా తెలిసింది. వివిధ జాతులకు చెందిన ఈ కిరాయి సైనికులు కటాంగా ప్రభుత్వ సర్వీసుల్లో ఉన్నామని చెప్పారట మామూలు ఏర్పాట్లు పూర్తిగాగానే వారిని వారి వారి దేశాలకు తిరిగి పంపివేయడం జరుగుతుంది

కారకాస్ (వెనిజులా,). జనవరి 25 (రాయిటర్) వెనిజులాలో నియంతృత్వ పాలనను కూలద్రోసిన 5 వ వార్షికోత్సవ సందర్భంగా, ప్రభుత్వ వ్యతిరేక ప్రదర్శనలు నిర్వహించడానికి విఫలయత్నం జరిగిన సందర్భంలో నిన్న కార్మికప్రజలమధ్య చెలరేగిన ఘర్షణలలో ముగ్గురు చనిపోయారు, 56 మంది గాయపడ్డారు.

"దేశరక్షణకు గ్రామ ప్రజలు నడుం కట్టాలి"

గ్రామీణ వలంటీర్ దళానికి ప్రారంభోత్సవంచేస్తూ నెహ్రూ ఉద్ఘాటన

న్యూఢిల్లీ జనవరి 27 యు ఎన్ ఐ)

దేశ స్వాతంత్ర్య పరిరక్షణకోసం రక్షణ అభివృద్ధి-ఈ రెండు లక్ష్యాలనూ సాధించే మహత్తర కృషికి గ్రామీణ ప్రజానీకం తమ్ముతాము అంకితం చేసుకోవాలని ప్రధాని ఇక్కడ ఉద్బోధించారు.

మన దేశంపై దాడి చేసి దేశ స్వాతంత్ర్యానికి సైతం చేసిన సవాలును గ్రామీణ ప్రజానీకం. పట్టణ ప్రజలూ అంతా ధైర్యంగా స్వీకరించి దేశరక్షణకు కంకణం కట్టుకున్నారని శ్రీ నెహ్రూ ఇక్కడ గ్రామీణ వలంటీరు దళాలకు ప్రారంభోత్సవం చేస్తూ తమ రేడియో ప్రసంగంలో పేర్కొన్నారు.

మన పరిహద్దులలో పోరాటం సాగినా, సాగకున్నా మనముందు గొప్ప సంఘర్షణఉంది. ఈ సంఘర్షణను నివారించడానికి మనమంతా కృషి చేయవలసి ఉన్నదని ఆయన అన్నారు

ఈ సంఘర్షణ కాలంలో గ్రామీణ ప్రజానీకం నిర్వహించ వలసిన పాత్ర కాలా ప్రముఖమైనదనీ శరీర బార్ఢ్యత గలవారిని సైన్యంలోకి పంపడంలోనే, సైన్యానికు ఆహారఅవసరాలను తీర్చడంలోను గ్రామీణ ప్రాంతం పైన గురుతర మైన బాధ్యత ఉన్నదని శ్రీ నెహ్రూ అన్నారు.

ఇరవై ఆరు జనవరి ప్రాధాన్యాన్ని గురించి చెబుతూ ఈ రోజులో మన రాజకీయ విప్లవోద్యమం పరిసమాప్తి కెందిందనీ, తరువాతి ప్రధాన కార్యక్రమం ఆర్థిక, సామాజిక విప్లవ సాధనే అనీ, అందుకే పంచవర్ష ప్రణాళికలు ప్రారంభించామని శ్రీ నెహ్రూ అన్నారు.

అభివృద్ధిరంగాలలోనూ అభివృద్ధి సాధించడం మన లక్ష్యమని, అత్యధిక సంఖ్యాకులుగా ఉన్న గ్రామీణ ప్రజల శ్రేయస్సే దేశ శ్రేయస్సనీ సమాజ వికాస కార్యక్రమాల వల్ల గ్రామీణ ప్రజల శ్రేయస్సు చాలా వరకు సాధించబడిందని, అయితే కొంతవరకు మనం అపజయం కూడా పొందామని చెప్పుకోవాక తప్పదని ప్రధాని అన్నారు.

గ్రామీణ ప్రాంతాల స్వయం పరిపాలన కోసం పంచాయతీరాజ్య పథకం ప్రవేశపెట్టడం జరిగిందని అనేక రాష్ట్రాలు ఈ పథకాన్ని అమలుపరుస్తున్నాయని తక్కిన రాష్ట్రాలు కూడా త్వరలోనే ఈ పథకాన్ని అమలుపరచగలవని అయన అన్నారు.

పంచాయతీ రాజ్యంతో పాటు సహకార సమాజ కార్యక్రమం కూడా చేపట్టడం జరిగిందని సహకార సమాజ నిర్మాణం ద్వారా దేశఆర్థిక వ్యవస్థను సమాజాస్వామిక సూత్రబద్ధం చేయడం జరుగుతుందని ఈ రెండు కార్యక్రమాలు ద్వారా గ్రామస్వయం నిర్భరత్వాన్ని సాధించగలుగడమేగాక శక్తివంతమైనదిగా రూపొందగలదని అన్నారు ప్రధాని.

అయిదున్నర లక్షల గ్రామాలలో శరీరపటుత్వం గలిగిఉన్న ప్రతి గ్రామీణుడు గ్రామీణ వలంటీరు దళంలో చేరడం ద్వారా దేశరక్షణకు తోడ్పడాలని ప్రధాని ఉద్బోధించారు.

గ్రామీణ వలంటీరు దళాలు నిర్వహించే కార్యక్రమాన్ని గురించి చెబుతూ ఈ దళాలు త్రివిధ కార్యక్రమాన్ని చేపట్టాలన్నారాయన. ఒకటి ఆర్థికోత్పత్తి. రెండు విద్య మూడు రక్షణ ఈ మూడు కార్యక్రమాలను గ్రామీణ వలంటీరు దళాలు చేపట్టవలసిఉంటుందని ప్రధాని సూచించారు:

గ్రామీణ వలంటీరుదళాలు ఉమ్మడిగా నిర్వహించవలసిన కార్యక్రమాలను ప్రధాని ఇలా వివరించారు:

"దేశరక్షణ బాధ్యత కేవలం సైనికులదే కాదు ఉత్పత్తిని అధికం చేయడం కూడా రక్షణకృషే, మైనర్ ఇరిగేషన్ పనులు పంటపొలాలను కాలువలు భూపాలాన్ని పెంచడం వీటన్నిటి భూములను సాగుకిందికి తీసుకురావడం ఇవన్నీ కాలా ముఖ్యమైనపనులు ఈ పనులవల్ల ప్రజల జీవనస్థాయి పెరుగుతుంది. గ్రామీణ వలంటీరు దళాలచేత ఈ పనులవల్ల సంఘటిత ఆదాయం కూడా పెరుగుతుంది

"రెండవది విద్య దేశంలో నిరక్షరుగున్నదో గ్రామస్థులకు తెలియజేయాలి.

"ఇక మూడవది గ్రామ రక్షణ రైల్వేలు. రోడ్లు పోస్టు టెలిగ్రాఫు మున్నగువాటి రక్షణకోసం ఈ దళాలు పూనుకోవాలి. గ్రామంలో శాంతి భద్రతల రక్షణకూడా ఈ దళాల బాధ్యత అయివుంటుంది.

"రథాన్ని నడిపించేది శరీరశ్రమే. మరఉత్పత్తిని పరిశ్రమద్వారా దేశాభివృద్ధికి అనేక ఆదాయ మార్గాలు ఏర్పడతాయి ప్రతి గ్రామానికి అభివృద్ధి ప్రణాళిక ఒకటి ఉండాలి. ప్రతి కుటుంబ శ్రేయస్సుకు గ్రామ ప్రణాళికలో హామీఉండాలి. ప్రతివ్యక్తీ పనికి పనెండు రోజులు స్వచ్ఛందంగా దేశం కోసం పరిశ్రమిస్తే ఇది గ్రామానికి అంతిమంగా దేశంమొత్తానికి ఎంతో మేలు ప్రయోజనకరంకాగలదు. దేశం మొత్తంమీద ఏటా మూడు వందల కోట్ల రూపాయలుఆదాయాన్ని అదనంగా ప్రజలు చేకూర్చిన వారవుతారు,

"ప్రతి గ్రామంలోను సహాయం కావలసి ఉన్న వారికి సహాయం చేయడముత్కృష్టం మునలివారికి, అంగవైకల్యం కలిగి ఉన్నవారికి, పిల్లలకు తోడ్పడటం గ్రామంవిధి. గ్రామమంతా ఒకే కుటుంబంగా భావించి మొత్తం దేశాన్ని అనేక మతాలు సహజీవనం సాగించే ఉమ్మడికుటుంబంగాతీర్చిదిద్దాలి. ఈ విధంగా మనంసన్నంగా గ్రామాలను మనం నిర్మించవచ్చు. ప్రజాస్వామ్యం అవతరించిన ఈరోజు దేశాన్ని సమృద్ధమైనదిగాను, శక్తివంతమైనదిగానూ పునర్నిర్మించగలమని శపథం చేద్దాం."

స్పెయిన్‌లో అమెరికా క్షిపణి స్థావరాలు

భద్రతకు ప్రమాదకరమని క్రుశ్చేవ్ హెచ్చరిక

లండన్, జనవరి 27 (ఎ.పి.)

మూడవ ప్రపంచ యుద్ధమే గనక సంభవిస్తే స్పానిష్ ప్రజలు పూర్తిగా వామరూపరహితంగా తుడుచుకు పోలడ వచ్చునని సోవియట్ ప్రధాని క్రుశ్చేవ్ నేడు హెచ్చరించారు.

రాజ్యాంగం (16వ) సవరణ బిల్లుకు రాజ్యసభ ఆమోదం

న్యూఢిల్లీ, జనవరి 25

భారతదేశం ప్రాదేశిక సమగ్రతను, సార్వభౌమాన్ని పరిరక్షించే విషయంలో రాజ్యాంగం (16 వ సవరణ) బిల్లును సంయుక్త పరిశీలక సంఘానికి సమర్పించాలన్న బిల్లును రాజ్యసభ నేడు ఆమోదించింది. ఆ విషయ నిరవధికంగా రాజ్యసభ సమావేశాలను వాయిదా వేయడం జరిగింది.

సందర్శించండి !

అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనం

హైద్రాబాద్

1963 జనవరి 1 నుంచి ఫిబ్రవరి 10 వరకు

నేడు బాలల ప్రత్యేక దినం

ఉపాధ్యాయులపెంట వచ్చే హైద్రాబాద్. సికిందరాబాద్ నగరాలలోని ప్రాథమిక మాధ్యమిక పాఠశాలల విద్యార్థినీ. విద్యార్థులకు ప్రదర్శనంలోకి ప్రవేశం ఉచితం.

నేడుమాత్రం తదితరులకు ప్రవేశరుసుం 25 నయాపైసలు

ఆకాశవాణి

మంగళవారం 29-1-1963

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉ 6-30 సుప్రభాత్ 6-35 భక్తి గీతం 6-45 భక్తిరంజని 6-55 మాతృముఖారవళి 7-00 తెలుగులో వార్తలు 7-15 సంగీత విశేషం 7-20 సంగీతం శిక్షణ 7-30 హామీ మహమ్మద్ 7-45 భక్తి సంగీత్. 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 విజయవాడవారి 9-00 ప్రసార సమాప్తి

మ 11-40 ఉన్నత పాఠశాలలకు 12-10 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ) 12-30 కార్మికుల కార్యక్రమం (విజయవాడనుండికిలే) 1-30 వార్తగోష్ఠి 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 హైదరాబాదు వి వారి 2-10 ఉర్దూలో వార్తలు 2-20 హైదరాబాదు వి వారి 2-30 ప్రసార సమాప్తి.

సా 3-00 పాఠశాల ప్రకటనలు 3-05 హిందీయ వార్తలు 3-20 దేశభక్తి పాటలు 6-30 నగరవాణి 7-00 తెలుగులో వార్తలు 7-15 కన్నడ లోతులకు 7-30 ఉర్దూలో వార్తలు 7-45 రేడియో వార్తావాహిని 8-00 (లోతులకోసం పాటలు) 8-15 పరిచయపత్రం (లోతుల ఉత్తరాలకు జవాబులు 8-30 పాకాల వాణిశ్రీదేవి 9-00 ఆంగ్లములో వార్తలు 9-30 హైదరాబాద్ వి వారి 10-35 వాతావరణ సూచన ప్రసార సమాప్తి

హైదరాబాద్-బి

394.4 మీ (761 కిలోసై)

ఉ 7-30 హైదరాబాద్ ఎ వారి ప్రసార సమాప్తి

49.02 మీ (6120 కిలోసై)

హైదరాబాదు ఎ వారి మాలతి పద్మనాభరావు 9-30 ప్రసార సమాప్తి

42.02 మీ (7140 కిలోసై)

మ 12-30 హైదరాబాద్ ఎ వారి 12-10 వేణువు: నిలయవిద్వాంసుడు 12-30 హైదరాబాద్ ఎ వారి 2-00 వాతావరణ మాచన, పాకాల సావిత్రిదేవి 2-30 ప్రసార సమాప్తి

60.12 మీ (4990 కిలోసై)

సా 3-00 హైదరాబాద్ ఎ వారి 3-30 గ్రామస్థుల రేడియోగోష్ఠి 7-00 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 సాహిత్యనందిని 7-45 హైదరాబాద్ ఎ వారి 9-30 హరికథ 10-30 హైదరాబాద్ ఎ వారి 10-35 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ 6-30 సుప్రభాత 6-35 ప్రసార విశేషాలు 6-45 భక్తిరంజని: నారాయణదాసు కృతులు వి. విరమణయ్య భాగవతార్ చల్లా కృష్ణమూర్తి మంచిరాజు సత్యనారాయణ మూర్తి 6-55 సూక్తిముక్తావళి 7-00 తెలుగులో వార్తలు 7-15 నేటివిశేషం 7-20 సంగీత శిక్షణ 7-30 రుక్మిణి సౌందరరాజన్ 8-00 ఆంగ్ల మున వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 చదలవాడ సత్యనారాయణ: పయోలిన్ 9-05 ప్రసార సమాప్తి.

మ 11-30 రాష్ట్రగానం దేశభక్తి గేయాలు 11-40 ఉన్నతపాఠశాలలకు (హైదరాబాదునుండి కిలే) 12-10 కిత మంజరి 12-30 కార్మికుల కార్యక్రమం (హైదరాబాద్ మండ